News Daily

ఎడిటర్ :

B. ఉపేందర్

cknews7484@gmail.com

Visit in :
www.cknewstv.in

CK
చంద్ర కాంత్

NEWS

తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :296 | ఖమ్మం | శుక్రవారం, నవంబర్ 27, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



చేతకాక వ్యవస్థలపై ఆరోపణలా?

- రాహుల్ తీరుపై అమిత్ షా ఆగ్రహం
- ఎన్నికల వ్యవస్థను తప్పుబట్టడం సరికాదు: అమిత్ షా
- విదేశీ పర్యటనలు మాని దేశ సమస్యలపై దృష్టి పెట్టండి
- బీజేపీ పాలిత రాష్ట్రాల్లో యూసీసీ అమలు చేస్తాం



ప్రత్యేక సమావేశ ప్రకటనపై కాంగ్రెస్ అభ్యంతరం

- డీలిమిటేషన్ పేరుతో రాజ్యాంగంపై దాడి: జైరాం రమేశ్
- 105 రోజుల తర్వాత ప్రత్యేక సమావేశాలా?
- మెజారిటీ కోసం కేంద్రం ప్రయత్నాలు
- సోనియా నివాసంలో కాంగ్రెస్ కీలక భేటీ

త్వరలో 25 వేల సర్కారీ కొలువులు

- త్వరలో మరో 25 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ!
- అన్ని శాఖల్లో కలిపి లక్ష ఉద్యోగాల భర్తీ పూర్తి చేస్తాం
- 2 వేల హోంగార్డు పోస్టుల భర్తీకి హామీ
- 4.74 లక్షల కొత్త చేయూత పింఛన్లకు నిధుల విడుదల
- లక్ష ఉద్యోగాల భర్తీ దిశగా ప్రజా ప్రభుత్వం
- పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేస్తాం.. అచ్చంపేటను అభివృద్ధి చేస్తాం



అచ్చంపేట

రాష్ట్రంలో నిరుద్యోగులకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఇప్పటికే 75 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, త్వరలో మరో 25 వేల ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు 2 వేల హోంగార్డు పోస్టులను భర్తీ చేస్తామని ప్రకటించారు. అన్ని శాఖల్లో కలిపి లక్ష ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పూర్తి చేస్తామని వెల్లడించారు. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో పర్యటించిన సీఎం.. ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. కొత్తగా మంజూరైన 4.74 లక్షల చేయూత పింఛన్లకు నిధులు విడుదల చేశారు. ఈ మొత్తాన్ని లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేయనున్నట్లు తెలిపారు. పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులను గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని రేవంత్‌రెడ్డి విమర్శించారు. ప్రాజెక్టుల - మిగతా 3లో



అంబేడ్కర్‌ను ఓడించింది కాంగ్రెస్ పార్టీయే

- గాంధీ వారసులు కాంగ్రెస్‌లో ఎవరున్నారు? రేవంత్ చెప్పాలి!
- కాంగ్రెస్‌ది డూప్లికేట్ గాంధీల వారసత్వం
- అంబేడ్కర్‌ను రెండుసార్లు ఓడించింది కాంగ్రెస్ పార్టీయే
- ఓట్ల తొలగింపుపై సీఎం సమాధానం చెప్పాలి

హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీలో మహాత్మా గాంధీ అసలైన వారసులు ఎవరున్నారో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేయాలని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. తరతరాలుగా కొందరు డూప్లికేట్ గాంధీలే అధికారాన్ని అనుభవిస్తున్నారని కాంగ్రెస్ నాయకత్వాన్ని ఉద్దేశించి విమర్శించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ - మిగతా 3లో

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలకు తేదీలు ఖరారు

- డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లులపై మళ్లీ చర్చ..!
- డిసెంబర్ 3 వరకు ప్రత్యేక సమావేశాలు
- మహిళలకు 33 శాతం రిజర్వేషన్లపై కసరత్తు
- లోక్‌సభ స్థానాలు 850కి పెంచే యోచన?
- గతంలో బిల్లులకు ఎదురుదెబ్బ.. ఈసారైనా ఆమోదం పొందేనా?



ఉద్యోగాలపై ప్రశ్నిస్తే దాడులు చేస్తారా?



- బావర్చి హోటల్ వద్ద బీఆర్ఎస్-కాంగ్రెస్ ఘర్షణ!
- బీఆర్ఎస్ నేతలపై దాడిని ఖండించిన కేటీఆర్
- ప్రభుత్వమే బాధ్యత వహించాలి
- తెలంగాణ ప్రజలు ఈ అరాచకాన్ని సహించరు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

హైదరాబాద్

నగరంలోని ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో ఉన్న బావర్చి హోటల్ వద్ద కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య చోటుచేసుకున్న ఘర్షణ రాజకీయంగా తీవ్ర చర్చకు దారితీసింది. బీఆర్ఎస్ శ్రేణులు చేపట్టిన నిరసన సందర్భంగా ఇరు పార్టీల కార్యకర్తల మధ్య వాగ్వాదం మొదలై, అది ఘర్షణకు దారితీసింది. ఈ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. శాంతియుతంగా నిరసన తెలిపిన తమ పార్టీ నాయకులపై దాడి చేయడం దారుణమని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కూడా కాలరాస్తున్నారని ఆరోపించారు. మూడేళ్ల క్రితం ఎన్నికల ప్రచార సమయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ బావర్చి హోటల్‌లో కూర్చుని తెలంగాణ యువతకు - మిగతా 3లో



యూపీ ప్రజలు బీజేపీకి గుణపాఠం చెప్పారు

- మోదీ మౌనానికి అదే కారణం: మల్లికార్జున ఖర్గే
- యూపీ దెబ్బతో మోదీ మౌనం!
- బీజేపీకి ప్రజలు బుద్ధి చెప్పారు: ఖర్గే
- మోదీ, షా గతంలోలా మాట్లాడటం లేదు
- బీజేపీది ద్వేష రాజకీయాలు.. కాంగ్రెస్‌ది ప్రేమ సందేశం: ఖర్గే

రాజ్యాంగ రక్షణే లక్ష్యంగా సంవిధాన్ మార్చ్

- రాజ్యాంగంపై దాడిని అడ్డుకుంటాం
- ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ సమరం
- సమాన హక్కుల కోసమే రాజ్యాంగం
- రాజ్యాంగ పరిరక్షణ కోసమే సంవిధాన్ రక్షా మార్చ్!
- మోదీ సర్కారు రాజ్యాంగంపై దాడి చేస్తోంది: సీఎం రేవంత్‌రెడ్డి
- ఓట్ల తొలగింపు ద్వారా మరోసారి అధికారంలోకి రావాలని కుట్ర..
- ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి



హైదరాబాద్

రాజ్యాంగంపై మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేస్తున్న దాడిని తిప్పికొట్టేందుకే కాంగ్రెస్ పార్టీ సంవిధాన్ రక్షా మార్చ్ నిర్వహిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ అహింసా మార్గంలోనే పోరాటాలు గెలవవచ్చని నిరూపించారని గుర్తుచేశారు. తాము పాలకులం కాదని, ప్రజలు ఎన్నుకున్న ప్రజాసేవకులమని స్పష్టం చేశారు. నియంతృత్వ పాలన కావాలా? ప్రజల కోసం పోరాడే నాయకత్వం కావాలా? అన్నది ప్రజలే నిర్ణయించాలని అన్నారు. గాంధీ, నెహ్రూ, సర్దార్ పటేల్, అంబేడ్కర్ వంటి మహనీయుల కృషితో దేశ ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించే రాజ్యాంగం రూపుదిద్దుకుందని రేవంత్‌రెడ్డి అన్నారు. కొందరు అధికారాన్ని శాశ్వతం చేసుకోవాలనే ఉద్దేశంతో రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని బీజేపీని ఉద్దేశించి విమర్శించారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించడం, ప్రజలకు సమాన - మిగతా 3లో

యువతకు ఉద్యోగాలు.. నిరుద్యోగులకు భృతి

- ఏటా రూ.40 వేల పింఛను.. పట్టభద్రులకు నెలకు రూ.5 వేల భృతి!
- యూపీ ఎన్నికల బరిలో సమాజ్‌వాదీ పార్టీ హామీల వర్షం
- రైతులకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత
- కులగణన.. బడుగు వర్గాలకు రిజర్వేషన్లు

త్వరలో 25 వేల సర్కారీ కొలువులు

-మొదటిపేజీ తరువాయి

పేరుతో రూ.1.80 లక్షల కోట్లు ఖర్చు చేసినట్లు చెబుతున్న కేసీఆర్.. పాలమూరు ప్రాజెక్టుల కోసం కనీసం రూ.10 వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదని ఆరోపించారు. పాలమూరు బిడ్డగా ఈ ప్రాంతంలోని ప్రాజెక్టులను పూర్తి చేయాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. కృష్ణా జలాల విషయంలో గత ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసిందని విమర్శించారు. ఏపీ మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డితో కేసీఆర్ వ్యవహరించిన తీరును ప్రస్తావిస్తూ.. రాయలసీమ ప్రాజెక్టుల విషయంలో తెలంగాణకు అన్యాయం జరిగిందని ఆరోపించారు.

కృష్ణా జలాలపై కేసీఆర్‌ను నిలదీసిన సీఎం

పదేళ్లపాటు ప్రాజెక్టులను పూర్తి చేయకపోవడం వల్లే ప్రస్తుతం కృష్ణా జలాలు ఏపీకి తరలిపోతున్నాయని రేవంత్‌రెడ్డి అన్నారు. పాలమూరు ప్రాజెక్టులు పూర్తయి ఉంటే ఈ ప్రాంతానికి సాగునీరు అందేదని పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వం ముచ్చుమర్రి, రాయలసీమ, హంద్రీనీవా, మాల్యాల ప్రాజెక్టులను పూర్తి చేసుకుందని, తెలంగాణలో మాత్రం ప్రాజెక్టులు ముందుకు సాగలేదని విమర్శించారు. రాయలసీమకు రోజుకు 11 టీఎంసీల నీటిని తరలిస్తున్నారని, పోతిరెడ్డిపాడు సామర్థ్యాన్ని 11 వేల క్యూసెక్కుల నుంచి 80 వేల క్యూసెక్కులకు పెంచుకున్నారని ఆరోపించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలు సరిపోతాయని గత ప్రభుత్వం అంగీకరించడం రాష్ట్రానికి నష్టం చేసిందని వ్యాఖ్యానించారు.

అచ్చంపేటను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

అచ్చంపేట ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రానికే ఆదర్శంగా నిలుపుతానని సీఎం హామీ ఇచ్చారు. వీరమాంబ అచ్చమ్మ వారసత్వాన్ని ఈ ప్రాంతం కొనసాగిస్తోందని అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేదలకు ఓటు అనే బలమైన ఆయుధాన్ని అందించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించిన ప్రాజెక్టుల వల్లే నేడు లక్షలాది ఎకరాలకు సాగునీరు అందుతోందని, నెహ్రూ ముందుచూపు కారణంగానే దేశంలో ఆహార ధాన్యాల కొరత తగ్గిందని పేర్కొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీలోనూ అవినీతి జరిగిందని ఆరోపణ

గత బీఆర్ఎస్ ప్రభుత్వం పంపిణీ చేసిన బతుకమ్మ చీరల నాణ్యతపై రేవంత్‌రెడ్డి విమర్శలు చేశారు. మహిళలకు పంపిణీ చేసిన చీరల కొనుగోళ్లలో అవినీతి జరిగిందని ఆరోపించారు. సూరత్ నుంచి నాసిరకం చీరలు తెచ్చి పంపిణీ చేశారని విమర్శించారు. కేసీఆర్ పాలనలో ఉద్యమకారులు, వారి కుటుంబాలకు తగిన గుర్తింపు దక్కలేదని, కుటుంబ సభ్యులు, బంధువులకే ప్రాధాన్యం ఇచ్చారని వ్యాఖ్యానించారు.



బీజేపీ, బీఆర్ఎస్ కలిసి రావాలి

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై సీఎం తీవ్ర విమర్శలు చేశారు. అధికారం కోల్పోయిన తర్వాత కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని, ప్రజల సమస్యలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.8.50 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టారని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లించలేని పరిస్థితి తీసుకొచ్చారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ వేర్వేరుగా పోటీ చేయకుండా కలిసి రావాలని సీఎం సవాల్ విసిరారు. అధికారంలో ఉన్నప్పుడు పదవులను కుటుంబ సభ్యులు, బంధువులకు కట్టబెట్టారని ఆరోపించారు.

రూ.450 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

నాగర్‌కర్నూల్ జిల్లాలో సుమారు రూ.450 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.

రూ.274 కోట్లతో బీటీ రోడ్ల నిర్మాణం.

రూ.29 కోట్లతో నాగర్‌కర్నూల్, పెద్దకొత్తపల్లి, వెల్దండలో తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణానికి శంకుస్థాపన.

రూ.18 కోట్లతో అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలకు అదనపు తరగతి గదుల నిర్మాణం.

మన్ననూరులో రూ.14 కోట్లతో నూతన ఐటీడీఏ భవన నిర్మాణం.

అచ్చంపేట పట్టణంలో రూ.2 కోట్లతో ఆదివాసీ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన.

లంబాడాల అభివృద్ధికి ప్రత్యేక కమిషన్

అంతకుముందు పదర మండలం మద్దిమడుగులో పర్యటించిన సీఎం రేవంత్‌రెడ్డి.. ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.38 కోట్లతో నిర్మించనున్న సంత్ సేవాలాల్ విగ్రహ ఏర్పాటుకు కూడా శంకుస్థాపన చేశారు. సంత్ సేవాలాల్ గొప్ప ఆదర్శమూర్తి అని, సమాజానికి సన్మార్గాన్ని చూపారని సీఎం కొనియాడారు. దేశవ్యాప్తంగా వివిధ పేర్లతో పిలువబడుతున్న లంబాడా సమాజం అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. లంబాడాల అభివృద్ధి కోసం ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. అచ్చంపేట లిఫ్ట్ నిర్మించి ఈ ప్రాంతానికి కృష్ణా జలాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

90 మీటర్ల రోడ్డు విస్తరణకు ఏళ్ల తరబడి జాప్యం!

ఇరుకైన రహదారితో నటరాజ్‌నగర్ వాసుల అవస్థలు

విస్తరణ పూర్తయితే 5 లక్షల మందికి ప్రయోజనం

భూవివాదం పరిష్కారమైనా పనులు ఎందుకు చేపట్టడం లేదు?

హైదరాబాద్: నగరంలోని పలు కాలనీల్లో ఇరుకైన రహదారులు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ముఖ్యంగా యూసుఫ్‌గూడ నియోజకవర్గ పరిధిలోని నటరాజ్‌నగర్ కాలనీవాసులు రోడ్డు సమస్యతో నిత్యం అవస్థలు పడుతున్నారు. నటరాజ్‌నగర్--రాజీవ్‌నగర్ కాలనీలను కలిపే రహదారి విస్తరణ పనులు ఏళ్లుగా పెండింగ్‌లో ఉండటంతో వాహనదారులు, స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కేవలం 90 మీటర్ల మేర రోడ్డును విస్తరిస్తే మూడు నియోజకవర్గాల పరిధిలోని సుమారు ఐదు లక్షల మందికి ప్రయోజనం కలుగుతుందని స్థానికులు చెబుతున్నారు. అయినప్పటికీ జీహెచ్ఎంసీ అధికారులు పనులు చేపట్టడంలో జాప్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

100 అడుగుల రోడ్డుకు మధ్యలో 20 అడుగుల అడ్డంకి

ఈఎస్ఐ మెట్రో స్టేషన్ నుంచి ఏజీ కాలనీ వరకు సుమారు 100 అడుగుల వెడల్పుతో విశాలమైన రహదారి ఉంది. మరోవైపు రాజీవ్‌నగర్ కాలనీలోని రత్నదీప్ సూపర్‌మార్కెట్ నుంచి బోరబండ బస్టాండ్ వరకు 60 నుంచి 80 అడుగుల వెడల్పుతో రోడ్డు అందుబాటులో ఉంది. అయితే ఈ రెండు ప్రధాన రహదారులను కలిపే నటరాజ్‌నగర్ మార్గం మాత్రం కేవలం 20 అడుగుల వెడల్పుతో ఉంది. సుమారు 90 మీటర్ల పొడవున్న ఈ ఇరుకైన రహదారి వద్ద వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది.

ప్రతిరోజూ ఈ మార్గంలో 10 వేలకు పైగా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. రహదారి ఇరుకుగా ఉండటంతో ట్రాఫిక్ రద్దీ పెరిగి ప్రయాణికులు, కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా నటరాజ్‌నగర్ ప్రజలకు ఈ సమస్య నిత్యకృత్యంగా మారింది.



భూవివాదాన్ని సాకుగా చూపుతున్నారని ఆరోపణ

రోడ్డు విస్తరణ కోసం తాము ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్నామని స్థానికులు చెబుతున్నారు. గతంలో పీజేఆర్ ఎమ్మెల్యేగా ఉన్నప్పటి నుంచే ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొంటున్నారు. ప్రతిసారీ ప్రైవేట్ భూముల వివాదాన్ని కారణంగా చూపుతూ పనులను వాయిదా వేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ రహదారిపై జరిగిన ప్రమాదాల్లో నలుగురు స్థానికులు ప్రాణాలు కోల్పోయారని కాలనీవాసులు చెబుతున్నారు. భూవివాదానికి సంబంధించిన కేసులను ఇటీవల కోర్టు కొట్టివేసిందని, ఇకనైనా అధికారులు స్పందించి రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించాలని కోరుతున్నారు.

రూ.1.22 కోట్ల పరిహారం ఇప్పటికే డిపాజిట్

రోడ్డు విస్తరణ కోసం భూసేకరణను వ్యతిరేకిస్తూ కొందరు భూ యజమానులు కోర్టును ఆశ్రయించారు. అయితే 2008లోనే భూసేకరణ విభాగం కింద 1,164.75 గజాల భూమికి సంబంధించి జీహెచ్ఎంసీ రూ.1.22 కోట్ల పరిహారాన్ని డిపాజిట్ చేసినట్లు ఓ సామాజిక కార్యకర్త తెలిపారు. ఈ విషయాన్ని ప్రస్తుత ఎమ్మెల్యే నవీన్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లామని, ఆయన కూడా రోడ్డు విస్తరణకు చర్యలు తీసుకోవాలని బల్దియా కమిషనర్‌ను కోరినట్లు వివరించారు.

మూడు నియోజకవర్గాలకు ప్రయోజనం

నటరాజ్‌నగర్--రాజీవ్‌నగర్ మధ్య ఉన్న 90 మీటర్ల రహదారిని విస్తరిస్తే యూసుఫ్‌గూడ, కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి నియోజకవర్గాల పరిధిలోని పలు కాలనీల ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని స్థానికులు పేర్కొంటున్నారు. ఈఎస్ఐ ప్రధాన రహదారి నుంచి ఆసుపత్రులు, విద్యాసంస్థలకు వెళ్లేందుకు సులభమైన మార్గం అందుబాటులోకి వస్తుంది. బోరబండకు వివిధ ప్రాంతాల నుంచి రాకపోకలు సాగించే ఆర్టీసీ బస్సులకు కూడా ప్రత్యామ్నాయ మార్గం ఏర్పడుతుంది. ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు ప్రయాణ సమయం అదా అవుతుందని ఆశిస్తున్నారు.

ఇప్పటికైనా అధికారులు స్పందించాలి

ప్రజలకు ఇంతటి ప్రయోజనం కలిగించే రహదారి విస్తరణకు కేవలం 90 మీటర్ల మేర పనులు చేపట్టాల్సి ఉన్నప్పటికీ ఏళ్ల తరబడి జాప్యం ఎందుకని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. భూసేకరణ, పరిహారం అంశాలపై స్పష్టత తీసుకుని పనులు ప్రారంభించాలని కోరుతున్నారు. ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే సమస్యను పరిష్కరించాలని జీహెచ్ఎంసీ అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు.

నాగార్జున సాగర్ నుంచి పోటాపోటీగా నీటి విడుదల!

నాగార్జునసాగర్: నాగార్జునసాగర్ జలాశయం నుంచి నీటి విడుదల విషయంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు పోటాపోటీగా వ్యవహరిస్తున్నాయి. నీటి పంపిణీపై రెండు రోజుల క్రితం కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) త్రిసభ్య కమిటీ సమావేశంలో ఏకాభిప్రాయం కుదరకపోయినా.. తాజాగా ఇరు రాష్ట్రాల అధికారులు సాగర్ ఎడమ, కుడి కాలువలకు నీటిని విడుదల చేశారు. తెలంగాణ అధికారులు ఎడమ కాలువకు, ఏపీ అధికారులు కుడి కాలువకు నీటిని వదిలారు. అయితే ఈ నీటి విడుదలకు కేఆర్ఎంబీ అనుమతి ఉందా? ఎన్ని రోజులపాటు నీటిని విడుదల చేస్తారు? మొత్తం ఎన్ని టీఎంసీలు వినియోగించుకుంటారు? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. నాగార్జునసాగర్ ఎడమ కాలువకు నల్లగొండలోని ఎన్ఎస్పీ అధికారులు తొలుత 500 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అవసరాన్ని బట్టి నీటి ప్రవాహాన్ని క్రమంగా పెంచనున్నారు. ఈ నీటిని తాగునీటి అవసరాలకే వినియోగించాలని అధికారులు సూచించారు. ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లోని పాలేరు, పెద్దదేవులపల్లి చెరువులను నింపేందుకు నీటిని ఉపయోగించాలని ప్రభుత్వం ఆదేశించింది. మరోవైపు ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ అధికారులు కూడా నాగార్జునసాగర్ కుడి కాలువకు తాగునీటి అవసరాల కోసం నీటిని విడుదల చేశారు. రెండు రాష్ట్రాలు ఒకేసారి కాలువలకు నీటిని వదలడంతో జలాశయం నీటి వినియోగంపై ఆసక్తి నెలకొంది. సాగర్ జలాశయం నుంచి నీటి విడుదలపై రెండు రాష్ట్రాల మధ్య ఇప్పటికే వివాదం కొనసాగుతోంది. పల్నాడు నీటి పథకం అంశం కూడా రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో ఎడమ, కుడి కాలువలకు నీటి విడుదల ప్రారంభం కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే విడుదల చేసే నీటి పరిమాణం, కాలపరిమితిపై స్పష్టమైన నిర్ణయం లేకపోవడంతో కేఆర్ఎంబీ జోక్యం అవసరమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నాగార్జునసాగర్ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుతం 534.10 అడుగులుగా ఉంది. పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు. ప్రస్తుతం జలాశయంలో సుమారు 176 టీఎంసీల నీరు అందుబాటులో ఉన్నట్లు సమాచారం. ఈ నెల 22వ తేదీ వరకు నాగార్జునసాగర్ నుంచి తెలంగాణ 47.177 టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్ 17.207 టీఎంసీల నీటిని వినియోగించుకున్నట్లు కేఆర్ఎంబీ త్రిసభ్య కమిటీ వెల్లడించింది. జలాశయం కనీస నీటిమట్టం 510 అడుగులు కాగా, ప్రస్తుతం ఆ స్థాయికి పైన 45.4 టీఎంసీల నీరు ఉందని పేర్కొంది. ఇందులో ఆవిరి నష్టాలను మినహాయిస్తే సుమారు 40.86 టీఎంసీల నీరు వినియోగానికి అందుబాటులో ఉంటుందని తెలిపింది.

రాజ్యాంగ రక్షణే లక్ష్యంగా సంవిధాన్ మార్చ్

-మొదటిపేజీ తరువాయి

హక్కులు కల్పించడమే లక్ష్యంగా 1885లో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటైందని గుర్తుచేశారు. ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే స్వేచ్ఛ, రాజ్యాంగం మనకు లభించాయని పేర్కొన్నారు.

ఓట్ల తొలగింపు ద్వారా అధికారంలోకి రావాలని చూస్తున్నారు

గతంలో పేదలు, మహిళలకు ఓటు హక్కు కల్పించడాన్ని కొందరు వ్యతిరేకించారని సీఎం ఆరోపించారు. అయితే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించారని గుర్తుచేశారు. కుల, మత విభేదాలు, తప్పుడు హామీలతో రెండుసార్లు, మూడుసార్లు అధికారంలోకి వచ్చిన మోదీ.. ఇప్పుడు ఓట్ల తొలగింపు ద్వారా మరోసారి అధికారంలోకి రావాలని చూస్తున్నారని విమర్శించారు. మోదీ, అమిత్ షా, అదానీ, అంబానీ కలిసి దేశంపై కుట్ర చేస్తున్నారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. దళితులు, గిరిజనులు, మహిళలు, మైనార్టీలకు చెందిన 13 కోట్ల ఓట్లు తొలగించారని, మరో 7 కోట్ల ఓట్ల తొలగింపునకు ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో 90 అసెంబ్లీ, 15 లోక్‌సభ స్థానాలను కాంగ్రెస్ గెలుచుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ట్యాంక్‌బండ్ నుంచి నెక్లెస్ రోడ్డు వరకు పాదయాత్ర

అంతకుముందు హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వరకు సంవిధాన్ రక్షా మార్చ్ నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాదయాత్రలో పాల్గొన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు.

రాజ్యాంగ వ్యవస్థలను జేబు సంస్థలుగా మార్చారు

బీజేపీ ఎన్ని కౌంటర్ ర్యాలీలు నిర్వహించినా ప్రజలు కాంగ్రెస్ వెంటే ఉంటారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకే బీజేపీ పోటీ కార్యక్రమాలు నిర్వహిస్తోందని విమర్శించారు. మోదీ పాలనలో రాజ్యాంగబద్ధ సంస్థలు నిర్వీర్యమవుతున్నాయని ఆరోపించారు. సీబీఐ, ఈడీతో పాటు ఎన్నికల కమిషన్‌ను కూడా కేంద్ర ప్రభుత్వం తనకు అనుకూలంగా ఉపయోగించుకుంటోందని విమర్శించారు. ఎన్నికల కమిషన్‌ను అడ్డం పెట్టుకుని ఓట్ల తొలగింపునకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పోరాటం

భారత రాజ్యాంగంలో మత స్వేచ్ఛకు కూడా ప్రాధాన్యం కల్పించారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుర్తుచేశారు. అంబేద్కర్ న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసిన సందర్భాన్ని ప్రస్తావించారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.

ఉద్యోగాలపై ప్రశ్నిస్తే దాడులు చేస్తారా?

-మొదటిపేజీ తరువాయి

పలు హామీలు ఇచ్చారని బీఆర్ఎస్ శ్రేణులు పేర్కొన్నాయి. ఆ హామీల్లో ఏవీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఆరోపిస్తూ గురువారం హోటల్ వద్ద నిరసన చేపట్టాయి. ఉద్యోగాల కల్పన, యువతకు ఇచ్చిన హామీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశాయి. హామీల పేరుతో రాహుల్‌గాంధీ తెలంగాణ యువతను మోసం చేశారని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు.

ఇరు పార్టీల కార్యకర్తల మధ్య వాగ్వాదం

బీఆర్ఎస్ నాయకులు చేపట్టిన నిరసన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, అరవింద్ యాదవ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు బావర్చి హోటల్ వద్దకు చేరుకున్నారు. ఈ క్రమంలో ఇరు పార్టీల శ్రేణుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. మాటామాటా పెరగడంతో ఘర్షణకు దారితీసింది. దీంతో హోటల్ పరిసరాల్లో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ ఘటనలో బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్‌తో పాటు పార్టీ యువ నాయకులపై దాడి జరిగినట్లు బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు.

దాడిని తీవ్రంగా ఖండించిన కేటీఆర్

బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్, పార్టీ యువ నాయకులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని కేటీఆర్ ప్రకటించారు. ఉద్యోగాలపై ప్రశ్నించినం దుకు దాడులకు దిగడం ఏమిటని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఎమర్జెన్సీ రోజులను తలపిస్తోందని విమర్శించారు.రాజ్యసభ సభ్యుడే తన అనుచరులతో దాడులు చేయించడం దుర్మార్గమని ఆరోపించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులపై దాడులు జరిగితే ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని పేర్కొన్నారు.

ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ఉంది

ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రశ్నించడం ప్రతిపక్షాల బాధ్యత అని కేటీఆర్ అన్నారు. నిరుద్యోగులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రశ్నిస్తే దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నవారు విమర్శలను, నిరసనలను ప్రజాస్వామ్య పద్ధతిలో ఎదుర్కోవాలని సూచించారు. తెలంగాణ ప్రజలు ఇలాంటి అరాచకాన్ని సహించరని హెచ్చరించారు.

రాజకీయంగా వేడెక్కిన వాతావరణం

బావర్చి హోటల్ వద్ద జరిగిన ఘర్షణతో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య రాజకీయ విమర్శలు మరింత తీవ్రతరం అయ్యాయి. నిరసన సందర్భంగా జరిగిన ఘటనపై ఇరు పార్టీల నేతలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నారు. ఉద్యోగాల భర్తీ, ఎన్నికల హామీల అమలు వంటి అంశాలు మరోసారి రాజకీయ చర్చలోకి వచ్చాయి. ఘటనకు సంబంధించి పోలీసుల చర్యలు, ఇరు వర్గాల ఫిర్యాదులు, దాడి ఆరోపణలపై అధికారిక వివరాలు వెలువడాల్సి ఉంది.

అంబేద్కర్‌ను ఓడించింది కాంగ్రెస్ పార్టీయే

-మొదటిపేజీ తరువాయి



రూపొందించిన రాజ్యాంగం కల్పించిన హక్కుల వల్లే దేశ ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను ఎన్నికల్లో రెండుసార్లు ఓడించింది కాంగ్రెస్ పార్టీయేనని బండి సంజయ్ ఆరోపించారు. అంబేద్కర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం భారతరత్న ఇవ్వలేదని విమర్శించారు. అయితే ఆయన సేవలను దేశ ప్రజలకు గుర్తుచేసేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పంచతీర్థాలను ఏర్పాటు చేశారని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలకు బీజేపీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

ఓట్ల తొలగింపుపై సీఎం సమాధానం చెప్పాలి

తెలంగాణలో ఓట్ల తొలగింపు జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపిస్తున్నారని, అలాంటప్పుడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తోందని బండి సంజయ్ ప్రశ్నించారు. ఓట్లు తొలగించారని చెబుతున్నప్పుడు సంబంధిత బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు)పై ఎందుకు చర్యలు తీసుకోలేదో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగితే వాటిని అడ్డుకునే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికీ ఉందని వ్యాఖ్యానించారు.

పేదల హక్కులను కాలరాస్తున్నారని విమర్శ

పేద ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని బండి సంజయ్ ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత పక్కన పెట్టిందని విమర్శించారు. పేద ప్రజలు ఏకమయ్యారని, రేవంత్‌రెడ్డి రాజకీయాలు ఇక సాగవని వ్యాఖ్యానించారు. ప్రజల సమస్యలను పరిష్కరించకుండా రాజకీయ విమర్శలతో కాలం గడుపుతున్నారని మండిపడ్డారు.

బీజేపీకి అధికారం ఇస్తే అభివృద్ధి చేస్తాం

తెలంగాణలో బీజేపీకి అధికారం అప్పగిస్తే రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని బండి సంజయ్ అన్నారు. పేదలు, సామాన్యుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని ఆరోపిస్తూ, ప్రజలు వచ్చే ఎన్నికల్లో బీజేపీకి మద్దతు ఇవ్వాలని కోరారు.

డిసెంబర్ 9లోగా ఉద్యమకారులకు న్యాయం చేయాలి : డాక్టర్ కృష్ణారావు

| కేకే కమిటీ సిఫార్సులు అమలు చేయాలి.. లేకుంటే డిసెంబర్ 10న సీఎం నివాసం ముట్టడి

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు చేసిన త్యాగాలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తోందని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె.వి. కృష్ణారావు విమర్శించారు. సోనియాగాంధీ జన్మదినమైన డిసెంబర్ 9, 2026లోగా కేకే కమిటీ సిఫార్సులను అమలు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల గుర్తింపు కోసం ప్రత్యేక వెబ్‌సైట్ ఏర్పాటు చేసి, ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించాలని కోరారు. కేవలం హామీలు, ప్రకటనలతో కాలయాపన చేయకుండా అర్హులైన ఉద్యమకారులకు గుర్తింపు, గౌరవం కల్పించాలని స్పష్టం చేశారు. డిసెంబర్ 9లోగా డిమాండ్లు నెరవేరిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేస్తామని, లేనిపక్షంలో డిసెంబర్ 10న సీఎం నివాసాన్ని ముట్టడించి ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన చేపడతామని హెచ్చరించారు. ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని డాక్టర్ కృష్ణారావు తెలిపారు . తెలంగాణ రాష్ట్ర సాధన కోసం దశాబ్దాల పాటు అలుపెరుగని పోరాటం చేసి, లాఠీ దెబ్బలు తిని, కేసులు ఎదుర్కొని, జైళ్లకు వెళ్లి, ఉద్యోగాలు, కుటుంబాలు, వ్యక్తిగత జీవితాలను సైతం పక్కనపెట్టి ఉద్యమించిన తెలంగాణ ఉద్యమకారుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు . తెలంగాణ రాష్ట్రం ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్నా రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులు ఇంకా గుర్తింపు కోసం రోడ్లపైకి రావాల్సిన దుస్థితి ఎందుకు వచ్చిందని , తెలంగాణ ఉద్యమకారుల త్యాగాలు అధికారంలోకి రావడానికి ఉపయోగపడతాయి.. కానీ వారికి న్యాయం చేయడానికి మాత్రం ప్రభుత్వానికి సమయం లేదా అని ప్రశ్నించారు . మాటలు వద్దు – జీవోలు కావాలి ! హామీలు వద్దు – అమలు కావాలి ! అని డిమాండ్ చేశారు .

అంబెడ్కర్ అందరివాడు



సికె.న్యూస్. ప్రతినిధి ఆదిలాబాద్రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబెడ్కర్ చిత్రపటానికి నివాలులర్పించిన మాజీ మంత్రి జోగు రామన్న, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సామాజిక న్యాయం, స్వేచ్ఛ సమానత్వం కొరకు రాసిన రాజ్యాంగం నవంబర్ 26 1949 న అమలులోకి వచ్చి నేటికి 77 సంవత్సరాలు పూర్తి కావొస్తున్న సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని అంబెడ్కర్ గారి విగ్రహానికి పూల మాల వేసి మాజీ మంత్రి జోగు రామన్న, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు మాట్లాడుతూ... ఆనాడు బాబా సాహెబ్ అంబెడ్కర్ గారు రాసిన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగంగా నిలిచిందన్నారు. బాబా సాహెబ్ అంబెడ్కర్ గారు రాసిన రాజ్యాంగం ద్వారా ఈరోజు ఎమ్మెల్యే అయ్యానని పేర్కొన్నారు. స్వాతంత్ర్య భారత దేశంలో అందరికి సమాన హక్కులు కల్పిస్తూ రాసిన రాజ్యాంగం ఈరోజు అందరికి నీడనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుమార్తెను దిండుతో ఊపిరాడకుండా చేసి హత్య చేసిన తండ్రి అరెస్ట్.

| హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించి, మృతదేహాన్ని హడావుడిగా దహనం చేసిన నిందితుడు.

| కుటుంబ పరువు పోతుందనే ఆగ్రహంతోనే హత్యకు పాల్పడినట్లు విచారణలో వెల్లడి.

| ఉట్నూర్ ఎఎస్పీ రుత్విక్ సాయి కోట్టే ఐపిఎస్

సికె.న్యూస్.ఆదిలాబాద్



:ఉట్నూర్ సబ్ డివిజన్ పరిధిలోని నార్నూర్ పోలీస్ స్టేషన్ పరిధి ఉమ్రి గ్రామంలో యువతి అనుమానాస్పద మృతి కేసులో నిందితుడైన తండ్రి అదే కైలాష్" ను నార్నూర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఉట్నూర్ ఎఎస్పీ రుత్విక్ సాయి కొట్టే ఐపిఎస్ పత్రికా సమావేశంలో వివరాలను వెల్లడించారు.

వివరాల్లోకి వెళితే..

నిందితుడి కుమార్తె అదే కళ్యాణి ఈ నెల 24వ తేదీన ఉరివేసుకుని మృతి చెందినట్లు తొలుత సమాచారం అందింది. అయితే, బంధువులు వచ్చే వరకు వేచి చూడకుండా నిందితుడు మృతదేహాన్ని అదే రోజు ఉదయం హడావుడిగా దహనం చేయడంతో అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ మేరకు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదుతో నార్నూర్ పోలీసులు క్రైమ్ నెంబర్ 146/2026 బ/ంవష 103(1),238 దీఎీూ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసుల విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం, కళ్యాణికి వివాహం నిశ్చయమై మరో రెండు రోజుల్లో నిశ్చితార్థం జరగాల్సి ఉంది. అయితే, ఆమె మరో వ్యక్తిని ప్రేమిస్తున్న విషయం తెలుసుకున్న తండ్రి కుటుంబ పరువు పోతుందనే ఆగ్రహంతో హత్యకు పథకం వేసినట్లు వెల్లడైంది. ఈ క్రమంలో తెల్లవారుజామున కుమార్తె ముఖంపై దిండుతో అదిమి ఊపిరాడకుండా చేసి హత్య చేసిన అనంతరం, చున్నీతో ఇంటి పైకప్పు దూలానికి ఉరివేసి ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నించినట్లు విచారణలో వెల్లడైంది. అనంతరం నేరాన్ని కప్పిపుచ్చేందుకు మృతదేహాన్ని హడావుడిగా దహనం చేసినట్లు పోలీసుల దర్యాప్తులో గుర్తించారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించగా, కేసులో మరిన్ని ఆధారాలు సేకరించేందుకు దర్యాప్తు కొనసాగుతోంది అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నార్నూర్ సీఐ డి గురు స్వామి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

| అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్, ఎస్పీ, మున్సిపల్ చైర్‌పర్సన్ ఘన నివాళులు

| రాజ్యాంగ హక్కులతో పాటు పౌర బాధ్యతలను ప్రతి ఒక్కరూ గుర్తించాలి -- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

| సమానత్వం, సామాజిక న్యాయం, సోదరభావమే రాజ్యాంగ స్ఫూర్తి -- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

| అంబేద్కర్ ఆశయాలను ఆచరిస్తూ సమాజ అభ్యున్నతికి కృషి చేయాలి -- మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష



సికె.న్యూస్. ఆదిలాబాద్: పట్టణంలోని అంబేద్కర్ చౌక్‌లో గురువారం భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాల, మహార్, నేతకాని అనుబంధ కులాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగ విశిష్టతను, ప్రజాస్వామ్య విలువలను స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యంత గొప్ప రాజ్యాంగాల్లో ఒకటని పేర్కొన్నారు. దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, సామాజిక న్యాయం కల్పించేలా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అద్భుతమైన రాజ్యాంగాన్ని రూపొందించారని కొనియాడారు. కుల, మత, ప్రాంత, భాషా భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు రాజ్యాంగం పునాదిగా నిలుస్తోందన్నారు.రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండటంతో పాటు, అందులో పొందుపరిచిన ప్రాథమిక విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని సూచించారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు రాజ్యాంగ ఆశయాలు, విలువలను ఆకళింపు చేసుకుని సమానత్వం, సోదరభావం, సామాజిక న్యాయం వంటి సూత్రాలను జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. బాధ్యతాయుత పౌరులుగా ఎదిగి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం కల్పించిందన్నారు. రాజ్యాంగం నిర్దేశించిన చట్టాలు, నియమాలను ప్రతి ఒక్కరూ గౌరవిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ, సామాజిక సమానత్వం, సోదరభావం పెంపొందించడంలో ప్రతి పౌరుడి పాత్ర కీలకమన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని కుల, మత, ప్రాంతీయ భేదాలకు తావులేకుండా సమానత్వ భావనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత రాజ్యాంగ విలువలను తెలుసుకుని, చట్టాల పట్ల అవగాహన పెంపొందించుకుని మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు.మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, సమాన అవకాశాలు కల్పిస్తూ ప్రజాస్వామ్యానికి బలమైన పునాదిగా నిలుస్తోందన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సమాజంలో కుల, మత, ప్రాంతీయ భేదాలకు తావులేకుండా సమానత్వం, సోదరభావం, సామాజిక న్యాయం పరిఢవిల్లేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకుంటూ, పౌరులుగా తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలన్నారు. ముఖ్యంగా యువత అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని, రాజ్యాంగ విలువలను అనుసరిస్తూ విద్య, సామాజిక చైతన్యం ద్వారా సమాజ అభ్యున్నతికి పాటుపడాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సునీత, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్, వివిధ శాఖల అధికారులు, మాల, మహార్, నేతకాని కులాల జేఏసీ నాయకులు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి,

సర్పంచ్ మద్దెల వనజ స్వామి ఘన నివాళులు,



సీ కే న్యూస్ చేగుంట/ గొడుగుపల్లి: భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు కృషి చేయాలని గొడుగుపల్లి గ్రామ సర్పంచ్ మద్దెల వనజ స్వామి అన్నారు.దౌల్తాబాద్ మండలం గొడుగుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి సర్పంచ్ మద్దెల వనజ స్వామి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ దేశానికి అందించిన సేవలను, ఆయన చేసిన సామాజిక సంస్కరణలను స్మరించుకున్నారు.

అంబేద్కర్ తన జీవితమంతా సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించాలనే లక్ష్యంతో పోరాటం చేశారని పేర్కొన్నారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని నమ్మిన అంబేద్కర్, ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారని తెలిపారు.భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం కల్పించిందని, రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను నిర్వర్తించాలని అన్నారు. అంబేద్కర్ ఆశయాలు నేటి సమాజానికి ఎంతో అవసరమని, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ గ్రామ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.గ్రామంలో ఐక్యత, సోదరభావం, పరస్పర గౌరవం పెంపొందించుకోవడం ద్వారా అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను మాటల్లోనే కాకుండా ఆచరణలో కూడా అమలు చేయాలని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల్రెడ్డి గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, దుర్గని నర్సింలు అంగన్వాడి టీచర్ రేఖ నాగరాణి సీఏ సౌజన్య గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా పథకం అందాలి



| దరఖాస్తుల నమోదు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వొద్దు

| జిల్లా కలెక్టర్ రాజర్షి షా

సికె.న్యూస్. ప్రతినిధి ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రాంనగర్‌లో కొనసాగుతున్న 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' దరఖాస్తుల స్వీకరణ, నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా దరఖాస్తుల నమోదు కేంద్రాన్ని సందర్శించి, అక్కడ చేపడుతున్న పనుల పురోగతిని, సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుదారుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు తదితర గుర్తింపు పత్రాల ఆధారంగా ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేస్తున్న విధానాన్ని స్వయంగా పరిశీలించారు. లబ్ధిదారుల వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు.అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తుల నమోదుకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. నిర్దిష్ట గడువులోగా దరఖాస్తుల స్వీకరణ, వివరాల నమోదు, ధ్రువీకరణ ప్రక్రియను వంద శాతం పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం నమోదు కేంద్రానికి వచ్చిన స్థానిక ప్రజలతో కలెక్టర్ నేరుగా మాట్లాడారు. దరఖాస్తుల సమర్పణలో ఏవైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా, సిబ్బంది సహకారం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ పథకం అమలును సమర్థవంతంగా చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అనూష, కమిషనర్ జగదీష్ గౌడ్, స్థానిక కౌన్సిలర్, వార్డు అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చింతకాని గ్రామపంచాయతీలో కొత్త పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ పత్రాలు అందజేసిన సర్పంచ్ కిలారు మనోహర్ బాబు.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.ఎన్నో ఏళ్లుగా పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులకు పెన్షన్లు మంజూరు కావడంతో గ్రామంలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.

ఈ సందర్భంగా వృద్ధాప్య, గీత కార్మిక, వితంతు తదితర విభాగాలకు చెందిన లబ్ధిదారులకు పెన్షన్ పత్రాలను అందజేశారు. తమకు ప్రభుత్వం నుంచి పెన్షన్లు మంజూరు కావడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, శ్రీ మల్లు భట్టి విక్రమార్క కి కిలారు మనోహర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దంపతులు కోలా ఉమారాణి నాగేశ్వరరావు సెక్రటరీ రమేష్ బాబు వార్డు మెంబర్లు కిలారు బాబురావు, గంధసిరి లలిత, పొనుగోటి బాబు, గ్రామ నాయకులూ, గంధసిరి వెంకటేశ్వర్లు, కొంపెల్లి వెంకటి,లబ్ధిదారులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి:జమ్ముల



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలం చిన్నమండవ గ్రామంలో సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ పీఠికను సామూహికంగా పఠించారు. రాజ్యాంగాన్ని రక్షించాలని,ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని, బీజేపీ అనుసరిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలు, ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలను ప్రజల్లో ఎండగట్టాలని.రాజ్యాంగం కల్పించిన హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు,సిపిఐ జిల్లా సమితి సభ్యులు పర్సా రామచంద్రరావు,సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శి తుపాకుల లక్ష్మీనారాయణ,సిపిఐ మండల నాయకులు గుండ్ల బేబీరాణి,తాళ్లూరి యాదగిరి,రాచకొండ అంజయ్య,తుపాకుల సైదులు, గుండ్ల భద్రమ్మ,బండి శీను,కోయా అప్పారావు,మద్యాల అంజయ్య గుండ్ల రాంబాబు,తదితరులు పాల్గొన్నారు

సంవిధాన్ రక్షక్ మార్చ్ భారీ పాదయాత్రలో పాల్గొన్న ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్



సికె.న్యూస్. ప్రతినిధి ఆదిలాబాద్

రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ పాదయాత్ర

హైదరాబాద్: అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ూ×జజ) పిలుపు మేరకు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ూజజ) ఆధ్వర్యంలో నిర్వహించిన "సంవిధాన్ రక్షక్ మార్చ్" భారీ పాదయాత్రలో ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (ణజజ) అధ్యక్షులు లిడా. నరేష్ జాదవ్ లి పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్ , గ్రంథాలయ చైర్మన్ లిమల్లెపూల నరసయ్య ల పీసీసీ మాజీ జనరల్ సెక్రటరీ గండ్రత్ సుజాత గారు, ూవీజ చైర్మన్ లిబోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొని రాజ్యాంగ పరిరక్షణకు తమ సంఘీభావాన్ని ప్రకటించారు.ట్యాంక్‌బండ్ సమీపంలోని భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం ఈ భారీ పాదయాత్ర ప్రారంభమైంది. అక్కడి నుంచి నెక్లెస్ రోడ్‌లోని మాజీ ప్రధానమంత్రి, భారతరత్న శ్రీమతి ఇందిరా గాంధీ గారి విగ్రహం వరకు కొనసాగింది.ఈ పాదయాత్రలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నూతన ఇన్‌చార్జి శ్రీ బీఎం. సందీప్ కుమార్ గారు, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పీసీసీ నాయకులు, పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజ్యాంగంలోని లౌకిక, ప్రజాస్వామ్య, సామాజిక న్యాయ విలువలను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను చాటిచెప్పారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు, రాజ్యాంగం కల్పించిన హక్కులు ప్రతి పౌరుడికి అందేలా కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమానికి ఆదిలాబాద్ జిల్లా నుంచి డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి పాదయాత్రలో ఉత్సాహంగా పాల్గొన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ ఉద్యమానికి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

పులగుర్ల అరుణకు రూ.13 వేల ఆర్థిక సాయం



సీకే న్యూస్ -- వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు । నవంబర్ 26

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గోపరాజుపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం పులగుర్ల అరుణకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.13 వేల చెక్కును గ్రామ శాఖ అధ్యక్షులు సలిగంజి బిక్షపతి గ్రామ సర్పంచ్ సమక్షంలో అందజేశారు.భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి సౌజన్యంతో మంజూరైన ఈ చెక్కును అరుణకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు సలిగంజి బిక్షపతి మాట్లాడుతూ, నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఎంతో ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని, పేదలకు ఈ సాయం ఒక వరం లాంటిదని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.ద

రూ.3 లక్షల ూూజ అందించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్



సికె.న్యూస్.బోథ్(బోథ్ మండల కేంద్రానికి చెందిన ఆడెపు రాజు గారి కుమార్తె ఆడెపు సమాదర్శిని గారికి మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.3,00,000 (మూడు లక్షల రూపాయలు) విలువైన ూూజ ను జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు గారి సహకారంతో మంజూరు చేయించి, మంజూరైన పత్రాలను ఈ రోజు హైదరాబాద్‌లో లబ్ధిదారులకు ఆడే గజేందర్ గారు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు ఆయన వెంట బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్,టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్మే మహేందర్,బోథ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మెరుగు భోజన్న,మురళి గౌడ్,యండి సద్దాం తదితరులు పాల్గొన్నారు

ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పీఏసీ సమావేశంలో ఆరు కీలక తీర్మానాలు



సికె.న్యూస్. ప్రతినిధి అదిలాబాద్:

జిల్లా అభివృద్ధి, పార్టీ బలోపేతానికి ప్రాధాన్యత ఇవ్వాలని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కు వినతిపత్రం సమర్పించిన డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ గారు

ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం మరియు కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతమే ప్రధాన లక్ష్యంగా ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (ణజజ) రాజకీయ వ్యవహారాల కమిటీ (ూశీశ్రీఱ్ఱఅఝుశ్రీ ూటఝుఅతీం జశీఎఎఱ్వవ --ూూజ) సమావేశంలో ఆరు కీలక తీర్మానాలను ఆమోదించారు. ఈ తీర్మానాలను అమలు చేయడానికి రాష్ట్రస్థాయిలో తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గౌరవ ఎమ్మెల్సీ శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారికి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ గారు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో జిల్లాలోని ప్రజా సమస్యలు, అభివృద్ధి అవసరాలు, విద్య, వ్యవసాయం, రవాణా, మౌలిక సదుపాయాలు, ఉపాధి అవకాశాలు మరియు పార్టీ సంస్థాగత పరిస్థితులపై సమగ్రంగా చర్చించి, జిల్లా అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత కలిగిన ఆరు అంశాలపై ఏకగ్రీవంగా తీర్మానాలు ఆమోదించినట్లు డా. నరేష్ జాదవ్ గారూ తెలిపారు.

పీఏసీ సమావేశంలో ఆమోదించిన ఆరు ప్రధాన తీర్మానాలు :

1. అదనపు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు :

ఆదిలాబాద్ జిల్లాలోని నిరుపేద, ఆర్థికంగా వెనుకబడిన అర్హులైన కుటుంబాలకు అదనంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, పార్టీ కోసం నిబద్ధతతో కష్టపడి పనిచేస్తున్న అర్హులైన పేద కాంగ్రెస్ కార్యకర్తలకు కూడా ప్రాధాన్యత కల్పించాలని తీర్మానించారు.

2. మండలాల వారీగా ప్రత్యేక అభివృద్ధి నిధులు :

జిల్లాలోని అన్ని మండలాలకు ప్రత్యేక అభివృద్ధి నిధులు (ూణఖీ) లేదా ఇతర ప్రభుత్వ అభివృద్ధి పథకాల ద్వారా ప్రతి మండలానికి కనీసం రూ.50 లక్షల నుంచి రూ.1 కోటి వరకు నిధులు కేటాయించి గ్రామీణ రహదారులు, తాగునీరు, డ్రైనేజీ తదితర మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలని తీర్మానించారు.

3. కుప్టి ప్రాజెక్టుకు తక్షణ పరిపాలనా అనుమతులు :

ఆదిలాబాద్ జిల్లా వ్యవసాయ రంగానికి ఎంతో కీలకమైన కుప్టి ప్రాజెక్టుకు తక్షణమే పరిపాలనా అనుమతులు మంజూరు చేయాలని, ప్రస్తుతం ప్రతిపాదితంగా ఉన్న 5.30 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యాన్ని 6.5 టీఎంసీలకు పెంచాలని తీర్మానించారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 35 వేల ఎకరాలకు సాగునీరు అందించి రెండు నియోజకవర్గాల రైతులకు ప్రయోజనం చేకూర్చాలని కోరారు.

విశ్వవిద్యాలయం ఏర్పాటు గురించి

గిరిజన, గ్రామీణ మరియు పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు విద్యా, పరిశోధన రంగాల్లో జిల్లా అభివృద్ధికి దోహదపడేలా ఆదిలాబాద్ జిల్లాలో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని తీర్మానించారు.

జిల్లాలోని గిరిజన, గ్రామీణ మరియు పేద విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందించేందుకు జేఎన్‌టీయూ అనుబంధంగా ఇంజినీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని, తద్వారా స్థానిక యువతకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపొందించాలని తీర్మానించారు.

ఆర్మూర్ నుండి ఆదిలాబాద్ రైల్వే లైన్ మంజూరుగురించి

ఆర్మూర్ నుంచి నిర్మల్, నేరడిగొండ, ఇచ్చోడ, గుడిహత్నూర్ మీదుగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రం వరకు నూతన రైల్వే లైన్ ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర రైల్వే శాఖతో సంప్రదింపులు జరిపి అవసరమైన చర్యలు చేపట్టాలని తీర్మానించారు. ఈ రైల్వే మార్గం ద్వారా జిల్లా రవాణా, వాణిజ్య, పారిశ్రామిక మరియు ఆర్థిక అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా డా. నరేష్ జాదవ్ మాట్లాడుతూ, ఆదిలాబాద్ జిల్లా రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ప్రాంతాల్లో ఒకటని, ముఖ్యంగా గిరిజన జనాభా అధికంగా ఉన్న జిల్లాలో ప్రజలకు మెరుగైన విద్య, సాగునీరు, రవాణా, గృహ వసతి, మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో ప్రజల ఆకాంక్షలను, జిల్లా అభివృద్ధి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ తీర్మానాలను రూపొందించి ఆమోదించామని తెలిపారు.

ఈ ఆరు తీర్మానాలను టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారు ప్రత్యేకంగా పరిశీలించి, గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి మరియు సంబంధిత శాఖల మంత్రుల దృష్టికి తీసుకెళ్లి, వీటి అమలుకు అవసరమైన చర్యలు చేపట్టేలా సహకరించాలని వినతిపత్రం ద్వారా కోరినట్లు తెలిపారు.ఆదిలాబాద్ జిల్లా సమగ్ర అభివృద్ధి సాధించడం, ప్రజల చిరకాల సమస్యలకు పరిష్కారం చూపడం, కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ నిరంతరం కృషి చేస్తుందని డా. నరేష్ జాదవ్ స్పష్టం చేశారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి నాయకత్వంలో ఈ తీర్మానాలకు రాష్ట్రస్థాయిలో సానుకూల స్పందన లభించి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి నూతన దిశానిర్దేశం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి గారు ఉన్నారు

భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో చైతన్య యాత్ర

- రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యం -- జిల్లా నాయకులు, కార్యకర్తల పాల్గొనడం.
- చైతన్య యాత్రలో పాల్గొన్న ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి మంద నరసింహ ముదిరాజ్.



సి.కె. న్యూస్ -- వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు:యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ ఎస్సీ మోర్చా యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో చైతన్య యాత్ర నిర్వహించారు. జిల్లా బీజేపీ అధ్యక్షులు అశోక్ ఆధ్వర్యంలో, ఓబీసీ జిల్లా అధ్యక్షులు రామచందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి, ఇతర నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది.భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం కల్పించే గొప్ప పత్రం. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడం, రాజ్యాంగ హక్కులు మరియు బాధ్యతలపై అవగాహన కల్పించడం చైతన్య యాత్ర ముఖ్య ఉద్దేశమని నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాజ్యాంగంలోని విలువలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, సమాజంలో సమానత్వం, సోదరభావం పెంపొందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి భరోసా... ప్రతి జీవితానికి రక్షణ...

- ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా--రూ.5 లక్షల ఆర్థిక ధీమా!
- సర్పంచ్ తాళ్లూరి స్వప్న



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు 5 లక్షలు జీవిత బీమా ఆర్థిక భరోసా కల్పించే కార్యక్రమంలో భాగంగా. జగనాధపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ తాళ్లూరి స్వప్న చేతులు మీదుగా కార్యక్రమం నిర్వహించడం జరిగినది.

ఈ పథకం ద్వారా కుటుంబానికి ఆర్థిక ఆధారమైన వ్యక్తి మరణించిన సందర్భంలో. కుటుంబానికి 5 లక్షల రూపాయల బీమా సాయం అందించి ఆర్థికంగా అండగా నిలవడం ప్రభుత్వ లక్ష్యం. పేద. మధ్య తరగతి కుటుంబాలకు భరోసా కల్పిస్తూ. ఆపద సమయంలో ఆదుకునే ఈ పథకం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుంది.

కుటుంబాన్ని పోషించే వ్యక్తి మరణించినప్పుడు. ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించటం. కుటుంబ బాధ్యతలు నిర్వహణలో ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా భరోసా కల్పించడం.

ప్రజా సంక్షేమమే ధైర్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుడుతుంది.

ఈ కార్యక్రమానికి:-గ్రామ సర్పంచ్. ఉప సర్పంచ్. వార్డు సభ్యులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు. గ్రామ పెద్దలు. ప్రజలు పాల్గొన్నారు.

రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత!



పెద్దతాండలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు సర్పంచ్ ఎం.నార్య నాయక్

మల్దకల్ నవంబర్ 26: జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పెద్ద తాండ గ్రామంలోభారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం వంటి విలువలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని పెద్దతాండ గ్రామ సర్పంచ్ ఎం. నార్య నాయక్ పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దతాండ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ ఎం. నార్య నాయక్ నాయకత్వంలో గురువారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను కొనియాడారు.ఈ సందర్భంగా సర్పంచ్ నార్య నాయక్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది అని, ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం కల్పించిందని తెలిపారు. కుల, మత, ప్రాంత, భాషా భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ రాజ్యాంగం సమాన హక్కులు కల్పించిందని పేర్కొన్నారు.రాజ్యాంగం కల్పించిన హక్కులను తెలుసుకోవడంతో పాటు ప్రతి పౌరుడు తన బాధ్యతలను కూడా గుర్తించాలని సూచించారు. ముఖ్యంగా యువత రాజ్యాంగంపై అవగాహన పెంచుకొని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామీణ స్థాయిలో ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ సమానత్వం, సామాజిక న్యాయం దిశగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువత, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.రాజ్యాంగమే దేశానికి బలం.. సమానత్వమే సమాజానికి పునాది.. అంబేద్కర్ ఆశయాల సాధనే మనందరి బాధ్యత!

సంవిధాన్ రక్షక్ ర్యాలీలో పాల్గొన్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్



హైదరాబాద్: సికె.న్యూస్. అదిలాబాద్ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ూ×జజ) పిలుపు మేరకు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ూజజ) ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లో నిర్వహించిన "సంవిధాన్ రక్షక్ ర్యాలీ" లో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ పాల్గొన్నారు బర్టీ సర్కిల్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం నుంచి నెక్లెస్ రోడ్‌లోని ఇందిరాగాంధీ విగ్రహం వరకు నిర్వహించిన భారీ పాదయాత్ర ర్యాలీలో నాయకులతో కలిసి పాల్గొన్నారు ఈ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భారత రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య స్ఫూర్తి, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ ప్రాధాన్యతను చాటిచెప్పే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్మే మహేందర్,బోథ్ మండల అధ్యక్షుడు మెరుగు భోజన్న,నాయకులు మురళి గౌడ్, యండి సద్దాం, మౌలానా తదితరులు ఉన్నారు

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా భరోసా!

- మాచర్లలో ఇందిరమ్మ జీవిత బీమా పథకం నమోదు ప్రారంభం
- ఆన్లైన్ నమోదు ప్రక్రియను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ బి. వజ్రమ్మ తిమ్మప్ప



గట్టు నవంబర్ 26:ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు కార్యక్రమం మాచర్ల గ్రామంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బుడకల బి. వజ్రమ్మ తిమ్మప్ప ముఖ్య అతిథిగా హాజరై తన చేతుల మీదుగా ఆన్లైన్ నమోదు ప్రక్రియను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బి. వజ్రమ్మ తిమ్మప్ప మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో రూ. 5 లక్షల బీమా సౌకర్యాన్ని అందించే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు.గతంలో రైతులకు మాత్రమే రైతు బీమా పథకం అందుబాటులో ఉండగా, ప్రస్తుతం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా అర్హత కలిగిన ఇతర వర్గాల కుటుంబాలకు కూడా బీమా భద్రత కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. రైతులు ఎలాంటి అపోహలకు గురికావాల్సిన అవసరం లేదని, రైతు బీమా పథకం యథావిధిగా కొనసాగుతుందని వివరించారు.కుటుంబ పెద్దకు అనుకోని మరణం సంభవించిన సందర్భంలో అర్హత, పథక నిబంధనలకు అనుగుణంగా నామినీకి రూ. 5 లక్షల బీమా పరిహారం అందించే విధంగా ఈ పథకాన్ని రూపొందించినట్లు తెలిపారు. నామినీల వివరాల నమోదుకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను పాటించాలని సూచించారు.మాచర్ల గ్రామంలోని అర్హులైన ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆన్లైన్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాలని సర్పంచ్ విజ్ఞప్తి చేశారు. గ్రామంలోని ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా గ్రామ పంచాయతీ తరఫున సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ముని నాయక్, వార్డు సభ్యులు మేకల రాజు, టి. దుల్లయ్య, సి. రాముడు, గద్వాల వీరేష్, జి. దానియేలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.ప్రతి కుటుంబానికి భరోసా.. ఆపద సమయంలో ఆర్థిక అండ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా మాచర్ల గ్రామ పంచాయతీ ముందడుగు వేస్తోంది.

రాజ్యాంగ స్ఫూర్తితో అసంఘటిత కార్మికులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి!

- రోజువారీ కనీస వేతనం రూ.920 చెల్లించాలి.. స్త్రీ, పురుషులకు సమాన వేతనాలు అమలు చేయాలి
- నీలిపల్లిలో 77వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



మల్దకల్, నవంబర్ 26:దేశంలోని అసంఘటిత కార్మికులకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించడంతో పాటు రాజకీయ పదవుల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలను సంపూర్ణంగా అమలు చేసి, కార్మికుల శ్రమకు తగిన గుర్తింపు, గౌరవం కల్పించాలని కోరారు.భారతదేశ 77వ రాజ్యాంగ దినోత్సవం (సంవిధాన్ దివస్) సందర్భంగా తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ మల్దకల్ మండల కోఆర్డినేటర్ టి. పద్మ ఆధ్వర్యంలో నీలిపల్లి గ్రామ పంచాయతీలో గురువారం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కోఆర్డినేటర్ జి. నరసింహులు, మల్దకల్ మండల కోఆర్డినేటర్ టి. పద్మ, ఇటిక్యాల మండల కోఆర్డినేటర్ ఎం. వినోద పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని అధికారికంగా ఆమోదించిందని, అందుకే ప్రతి సంవత్సరం నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు, పౌరుల హక్కులకు రాజ్యాంగం పునాది అని పేర్కొన్నారు.
1946 డిసెంబర్ 9న రాజ్యాంగ పరిషత్ తొలిసారిగా సమావేశమైందని, 1947 ఆగస్టు 29న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అధ్యక్షతన రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఏర్పాటైందని వివరించారు. సుమారు 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల పాటు జరిగిన సుదీర్ఘ కృషి అనంతరం రాజ్యాంగం రూపుదిద్దుకుందని తెలిపారు. 1949 నవంబర్ 26న ఆమోదం పొందిన రాజ్యాంగం 1950 జనవరి 26 నుంచి అమల్లోకి వచ్చిందని గుర్తుచేశారు.
భారత రాజ్యాంగ పీఠికలో పేర్కొన్న న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే ఆశయాలు ప్రతి ఒక్కరికీ సమానంగా అందాలని నాయకులు అన్నారు. ముఖ్యంగా సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్న అసంఘటిత కార్మికులకు తగిన గుర్తింపు, గౌరవం, హక్కులు కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా వారు పలు డిమాండ్లను ప్రభుత్వ ముందుంచారు.
1. అసంఘటిత రంగ కార్మికులను అధికారికంగా కార్మికులుగా గుర్తించాలి.
2. వ్యవసాయ కూలీలకు రోజువారీ కనీస వేతనం రూ.920 చెల్లించాలి.
3. స్త్రీ, పురుష కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి.
4. కూలీల నైపుణ్యాన్ని గుర్తించి నైపుణ్య కార్మికులుగా గుర్తింపు కల్పించాలి.
5. అసంఘటిత కార్మికులకు రాజకీయ పదవుల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలి.
6. కార్మిక చట్టాలను సంపూర్ణంగా అమలు చేసి కార్మికుల హక్కులకు రక్షణ కల్పించాలి.
రాజ్యాంగం కల్పించిన హక్కులు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా సమాజంలోని అట్టడుగు వర్గాలు, పేదలు, మహిళలు, కార్మికులకు కూడా అందాలని నాయకులు ఆకాంక్షించారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, కార్మికుల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ నాయకులు, కార్మికులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.
రాజ్యాంగాన్ని కాపాడుదాం.. కార్మికుల హక్కులను సాధిద్దాం.. సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి కృషి చేద్దాం!

ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ, ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు ఎంతటి వారినైనా ఉపేక్షించేదే లేదు



సూర్యాపేట జిల్లా సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్:
సూర్యాపేట జిల్లా హుజుర్నగర్ స్టేషన్ పరిధిలో విస్తృత ఎక్సైజ్ దాడులు
డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్, ప్రోహిబిషన్ & ఎక్సైజ్ శ్రీ అవినాష్ మొహంతి, ఐపీఎస్ గారు మరియు జాయింట్ కమిషనర్ (ఎన్ఫోర్స్మెంట్) శ్రీ జి. అంజన్ రావు గారి ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీమతి అనిత గారి పర్యవేక్షణలో తేదీలు 25-11-2026 మరియు 26-11-2026 న సూర్యాపేట జిల్లా, హుజుర్నగర్ స్టేషన్ పరిధిలో నాటుసారా తయారీ, అక్రమ నిల్వలు మరియు విక్రయాల నిర్మూలనే లక్ష్యంగా ప్రత్యేక ఎన్ఫోర్స్మెంట్ దాడులు నిర్వహించడం జరిగింది.
ఈ ప్రత్యేక దాడులలో హుజూర్నగర్, కోదాడ, తుంగతుర్తి మరియు సూర్యాపేట ఎక్సైజ్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ల బృందాలతో పాటు, ఎన్ఫోర్స్మెంట్ నల్గొండ, డీటీఎఫ్ సూర్యాపేట మరియు ఎస్టీఎఫ్ బృందాలు సంయుక్తంగా పాల్గొన్నాయి.
ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా హుజుర్నగర్ స్టేషన్ పలు మండలాల్లో మట్టంపల్లి, గరిడేపల్లి, మేళ్లచెరువు, పాలకీడు మరియు చింతలపాలెం మండలాల పరిధిలోని పలు గ్రామాలు, తండాల్లో విస్తృతంగా దాడులు నిర్వహించారు.
మట్టంపల్లి మండలం: కొత్త తండా, పాత తండా, బడవ తండా, భీల్యా నాయక్ తండా, నిమ్మ తండా,బాబ్లా తండా, యాతవకిళ్ల, కామంచికుంట తండా సుల్తాన్పురం తండా, అవిరేణికుంట తండా, తుమ్మల తండా
గరిడేపల్లి మండలం: మంగాపురం తండా, లచ్య తండా, రేగులగడ్డ తండా, సీతల తండా, చిన్న గారకుంట తండా
మేళ్లచెరువు మండలం: హేమ్లా తండా, కప్పలకుంట తండా
పాలకీడు మండలం: బెట్టే తండా, కల్మెట్ తండా, శూన్యంపహాడ్
చింతలపాలెం మండలం: చింతలపాలెం, తమ్మారం, పీక్లా నాయక్ తండా, నక్కగూడెం, ఎర్రకుంట తండా.
ఈ దాడుల సందర్భంగా అక్రమ నాటుసారా తయారీకి వినియోగించే ముడి పదార్థాలను గుర్తించి స్వాధీనం చేసుకోవడంతో పాటు, నాటుసారా తయారీకి సిద్ధంగా ఉన్న పులిసిన బెల్లం పానకాన్ని ధ్వంసం చేయడం జరిగింది.
దాడుల్లో స్వాధీనం చేసుకున్న మరియు ధ్వంసం చేసిన వివరాలుపటిక -- 35 కిలోలు స్వాధీనం.
- బెల్లం -- 40 కిలోలు స్వాధీనం.
- సుమారు 2900 లీటర్ల పులిసిన బెల్లం పానకం ధ్వంసం.
- 55 లీటర్ల నాటుసారా స్వాధీనం.- అక్రమ నాటుసారా తయారీ మరియు ఇతర ఎక్సైజ్ నేరాలకు సంబంధించి 28 కేసులు నమోదు చేయగ మొత్తం 14 మందిని అరెస్టు చేయడం జరిగింది- 10 మంది వ్యక్తులపై బైండోవర్ చర్యలు చేపట్టడం జరిగింది.జిల్లాలో నాటుసారా తయారీ, అక్రమ రవాణా, నిల్వ మరియు విక్రయాలను పూర్తిగా అరికట్టేందుకు ఎక్సైజ్ శాఖ నిరంతరం ప్రత్యేక నిఘా కొనసాగిస్తుందని అధికారులు తెలిపారుఇటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారుప్రజలు నాటుసారా తయారీ మరియు విక్రయాలకు దూరంగా ఉండాలని, తమ ప్రాంతాల్లో ఇలాంటి అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తించినట్లయితే వెంటనే ఎక్సైజ్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని హుజుర్నగర్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నంద్యాల శ్రీనివాస రెడ్డి విజ్ఞప్తి చేశారు....

రాజ్యాంగ పరిరక్షణకు బహుజనుల సమరభేరి



హైదరాబాద్‌లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ మహాసభ.. అంబేద్కర్‌పై రచించిన 'అద్వితీయ నాయకుడు' పుస్తకావిష్కరణ

గట్టు నవంబర్ 26:హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో రాజ్యాంగ దినోత్సవ మహాసభను ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ పరిరక్షణ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధనే లక్ష్యంగా నిర్వహించిన ఈ మహాసభకు తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుంచి పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, బహుజన నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాసిం, హైకోర్టు న్యాయవాది చిక్కుడు ప్రభాకర్, ప్రజాకవి జయరాజు, ఓయూ నాయకులు బాల బోయిన సుదర్శన్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.ఈ మహాసభలో దేశంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై, భారత రాజ్యాంగంపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ గళమెత్తారు. రాజ్యాంగ విలువలు, సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణ ఆవశ్యకతను నాయకులు వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కదిరె కృష్ణ రచించిన 'అద్వితీయ నాయకుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్' పుస్తకాన్ని ప్రముఖుల చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మల్దకల్ మండలం మాచర్ల గ్రామ ఉపసర్పంచ్, ఉపసర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పెద్దింటి సుదర్శన్ పాల్గొని కార్యక్రమానికి సంఘీభావం తెలిపారు. ఆయనతో పాటు బహుజన సేన కార్యకర్తలు, తెలంగాణ ప్రజలు, పలువురు బహుజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అనే సందేశంతో మహాసభ ఉత్సాహభరితంగా సాగింది.

రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత!



పెద్దతాండలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు సర్పంచ్ ఎం.నార్య నాయక్

మల్దకల్ నవంబర్ 26: జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పెద్ద తాండ గ్రామంలోభారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం వంటి విలువలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని పెద్దతాండ గ్రామ సర్పంచ్ ఎం. నార్య నాయక్ పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దతాండ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ ఎం. నార్య నాయక్ నాయకత్వంలో గురువారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను కొనియాడారు.ఈ సందర్భంగా సర్పంచ్ నార్య నాయక్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది అని, ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం కల్పించిందని తెలిపారు. కుల, మత, ప్రాంత, భాషా భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ రాజ్యాంగం సమాన హక్కులు కల్పించిందని పేర్కొన్నారు.రాజ్యాంగం కల్పించిన హక్కులను తెలుసుకోవడంతో పాటు ప్రతి పౌరుడు తన బాధ్యతలను కూడా గుర్తించాలని సూచించారు. ముఖ్యంగా యువత రాజ్యాంగంపై అవగాహన పెంచుకొని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామీణ స్థాయిలో ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ సమానత్వం, సామాజిక న్యాయం దిశగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువత, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.రాజ్యాంగమే దేశానికి బలం.. సమానత్వమే సమాజానికి పునాది.. అంబేద్కర్ ఆశయాల సాధనే మనందరి బాధ్యత!

నగర నడిబొడ్డులో ప్రజానీవాసల మధ్యలో విద్యుత్ సబ్ స్టేషన్ అవసరం లేదు సిపిఐ నేత మొహమ్మద్ సలాం.....



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం నడిబొడ్డు లో వైరారోడ్డు, పాత చేపల మార్కెట్ పేదల పొట్ట పై మట్టి గొట్టి వున్నా షాపింగ్ కాంప్లెక్స్ ని, కాబేలని కూల్చివేసి అభివృద్ధి పేరుతో పెదలను రోడ్డు మీద పడేసి ఆ స్థలం దేనికో ఉపయోగిస్తారంటే ఇష్ట రాజ్యాంగ చిరు వ్యాపారస్థులకు అని చెప్పి కేటాయించడం జరిగింది. కని ఇప్పుడు విద్యుత్ సబ్ స్ట్రేషన్ కి 1600 గజాలు, వేరే వాటికీ 600 గజాలు ఇతరులకు ఇష్టరాజ్యాంగ ఇచ్చుకుంటు పోతున్నారని ఇది పాలకుల తీరు ని అడ్డం పడుతుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మొహమ్మద్ సలాం తీవ్రంగా విమర్శించారు. ఈరోజు ప్రజల విజ్ఞప్తి మేరకు ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ఆ సందర్భంగా స్థానికులు సబ్ స్ట్రేషన్ నిర్మాణానికి తీవ్రంగా వ్యతిరేకించారు. అర్ధరాత్రి దొంగలగా బోర్లు వేశారని ప్రజల నివాసల మధ్య లో విద్యుత్ సబ్ స్ట్రేషన్ నిర్మాణం ఏమిటి అని ఇది వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. సలాం మాట్లాడుతూ ఖమ్మం వైరా రోడ్డు లో గవర్నమెంట్ హాస్పిటల్ నుంచి స్టేషన్ వరకు పార్కింగ్ లేదని వెంటనే అధికారులు సుమారు ఎకరం వున్నా భూమి ప్రజల పార్కింగ్ కేంద్రానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. వెంటనే సబ్ స్ట్రేషన్ ని రద్దు చేయాలనీ సలాం డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో మొహమ్మద్ సలాం తోపాటు యానాలి సాంబాశివరెడ్డి, నిజాంపేట్ యాఖుబ్, జ్వల నర్సింహారావ్, ఎండీ. మజీద్, ముజామ్మిల్, తదితరులు పాల్గున్నారు..

పలు వివాహ వేడుకల్లో పాల్గొని,నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

బాసు హనుమంతు నాయుడు



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని బృందావన్ గార్డెన్, టిటిడి కళ్యాణ మండపం,అనంత ఫంక్షన్ హాల్ లో మరియు అయిజ మున్సిపాలిటీ పరిధిలోని ఎస్ ఆర్ ఆర్ కన్వెన్షన్ హాల్ మరియు యం బి ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరై,నూతన వధూవరులను తలంబ్రాలు వేసి ఆశీర్వదించి,వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు పాటు సుఖ సంతోషాలు,ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించి శుభాకాంక్షలు తెలిపారు ...ఈ కార్యక్రమంలో సర్పంచులు,పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.....

చింతకాని పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంహెచ్‌ఓ రామారావు

గర్భిణీలకు తప్పనిసరిగా హెచ్ పి ఎల్ సి పరీక్షలు చేయాలని ఆదేశం



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని, నవంబర్ 26 (2026): చింతకాని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీ హెచ్ సిజిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డిఎంహెచ్ఓ డాక్టర్ రామారావు గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి పరిసరాలతో పాటు ల్యాబ్, ఫార్మసీ రిజిస్టర్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.ఆసుపత్రికి వచ్చిన గర్భిణీలతో డీఎంహెచ్ఓ నేరుగా మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ప్రతి గురువారం 102 వాహనం ద్వారా ఆసుపత్రికి తీసుకొస్తున్నారా లేదా, ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు క్రమం తప్పకుండా ఇళ్లకు వచ్చి ఆరోగ్య వివరాలు తెలుసుకుంటున్నారా అని వారిని అడిగి తెలుసుకున్నారు. గర్భిణీలందరికీ ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా తప్పనిసరిగా హెచ్‌పీఎల్‌సీ హెచ్ పి ఎల్ సిరక్త పరీక్షలు నిర్వహించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.

అలాగే ఆసుపత్రిలో చేరిన ఇన్-పేషెంట్ల వివరాలను వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. పేషెంట్లకు మందుల కొరత రాకుండా చూసుకోవాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్, ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ ఎం. శ్రీదేవి, పిడిఎం డాక్టర్ సోహైల్,సీహెచ్ఓ సిహెచ్ఓ దేవా, హెచ్‌వీ హెచ్ఐ జ్యోతి, ఫార్మసిస్ట్ శ్రీనివాస్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు పీహెచ్‌సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మధిర మున్సిపల్ ఇన్‌ఛార్జ్ కమిషనర్‌గా అభిషేక్ అగస్త్య బాధ్యతల స్వీకరణ

పూల మొక్క అందించి స్వాగతం పలికిన చైర్‌పర్సన్ సామినేని సుజాత



మధిర నవంబర్ 26(సికె న్యూస్)మధిర మున్సిపాలిటీ ఇన్‌ఛార్జ్ కమిషనర్‌గా ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య (ఐఏఎస్) గురువారం బాధ్యతలు స్వీకరించారు.మధిర కమిషనర్‌గా పనిచేసిన కె. శామ్యూల్ బెన్‌డిక్ట్ ఇజ్రాయెల్ పాల్ ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026' విధుల నిమిత్తం డిప్యుటేషన్‌పై వెళ్లారు. హైదరాబాద్‌లోని ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓ బి. అజిత్ రెడ్డి వద్ద రిపోర్ట్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయగా,ఆయన స్థానంలో అభిషేక్ అగస్త్యకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.బాధ్యతలు చేపట్టిన అనంతరం అభిషేక్ అగస్త్య మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత ఛాంబర్‌లో ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ నూతన ఇన్‌ఛార్జ్ కమిషనర్‌కు పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. పట్టణఅభివృద్ధి పనులు,పారిశుధ్య నిర్వహణ,మౌలిక సదుపాయాల కల్పనపై వారు కొద్దిసేపు చర్చించుకున్నారు.

ఇందిరమ్మ బీమాతో పేద కుటుంబాలకు రూ.5 లక్షల భరోసా

- **వచ్చే నెల 18 వరకు దరఖాస్తుల స్వీకరణ**
- **ప్రత్యేక శిబిరాలను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత**



మధిర నవంబర్ 26(సికె న్యూస్)మధిర లోపేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆపద సమయంలో ఆర్థికంగా అండగా నిలిచేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత పేర్కొన్నారు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఇప్పటికే అనేక పథకాలను అమలు చేస్తోందని,వాటితో పాటు ఈ బీమా పథకాన్ని కూడా అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.గురువారం మధిర మున్సిపాలిటీ పరిధిలోని 3, 9, 10 వార్డుల్లో ఏర్పాటు చేసిన బీమా నమోదు ప్రత్యేక శిబిరాలను చైర్‌పర్సన్ సందర్శించి,రిజిస్ట్రేషన్ ప్రక్రియను లాంఛనంగా ఆ వార్డ్ కౌన్సిలర్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,18 నుంచి 59 ఏళ్ల వయస్సు ఉండి,కుటుంబ పోషణ బాధ్యత వహించే ప్రధాన వ్యక్తికి ఎలాంటి ప్రీమియం చెల్లించకుండానే రూ.5 లక్షల ఉచిత జీవిత బీమా రక్షణ లభిస్తుందన్నారు.నవంబర్ 19న ప్రారంభమైన ఈ నమోదు ప్రక్రియ డిసెంబర్ 18 వరకు కొనసాగుతుందని తెలిపారు. ప్రతి వార్డులోను ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తామని తెలిపినారు. అర్హులైన లబ్ధిదారులు ఆధార్ కార్డ్ ,నామినీ వివరాలు, ఫోన్ నంబర్‌తో విధిగా పేరు నమోదు చేసుకోవాలని సూచించారు.రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ సిబ్బంది అందుబాటులో ఉండి,నమోదును వేగవంతం చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో 3వ వార్డ్ కౌన్సిలర్ బెజ్జం రాజు,9వ వార్డ్ కౌన్సిలర్ యర్రందాసు చారులత,10వ వార్డు కౌన్సిలర్ బోడెపూడి రేవతి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మిరియాల రమణ గుప్తా, కాంగ్రెస్ నాయకులు కటికల సీతారామిరెడ్డి, ప్రముఖ సీనియర్ విలేకర్ కొంగర మురళి, డివిజన్ అధ్యక్షులు రామారావు, మంజీరా, రిటైర్డ్ ఎంఈఓ ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, పెద్దలు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తాటికాయల ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు





సి కె న్యూస్ నవంబర్ 26 గురువారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్.

భారత స్థానిక తాటికాయల గ్రామంలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని తాటికాయల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఫాతిమా మేరీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు, సీనియర్ పాత్రికేయులు బొల్లెపాక రాజేష్, యువజన సంఘాల నాయకుడు పట్ల ప్రవీణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కార్యక్రమంలో తొలుత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరిస్తూ వారిలో రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య స్ఫూర్తి, సమానత్వ భావనలను పెంపొందించే లక్ష్యంతో ఉపన్యాస, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలను నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఫాతిమా మేరీ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి హక్కులతో పాటు బాధ్యతలను కూడా కల్పించిందని పేర్కొన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విలువలను విద్యార్థులు చిన్ననాటి నుంచే అలవర్చుకోవాలని సూచించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలను అర్థం చేసుకొని విద్య ద్వారా ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు మాట్లాడుతూ విద్యార్థులకు రాజ్యాంగంపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని అన్నారు. ఇలాంటి పోటీల నిర్వహణ ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు.

సీనియర్ పాత్రికేయులు బొల్లెపాక రాజేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశ ప్రజలందరికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పించిందని పేర్కొన్నారు. కుల, మత, ప్రాంత, భాషా భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సమాన గౌరవం, న్యాయం కల్పించాలనే గొప్ప ఆశయంతో రాజ్యాంగం రూపుదిద్దుకుందని తెలిపారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగ స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక బాధ్యతను, ప్రజాస్వామ్య విలువలను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.

యువజన సంఘాల నాయకుడు పట్ల ప్రవీణ్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులు, వాటి ప్రాముఖ్యతపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం వెల్లివిరిసేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

అనంతరం నిర్వహించిన ఉపన్యాస, వ్యాసరచన, చిత్రలేఖన పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతి విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను సీనియర్ పాత్రికేయులు బొల్లెపాక రాజేష్ ఆధ్వర్యంలో అందజేశారు. విద్యార్థులను ప్రోత్సహించేలా బహుమతులు అందించడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో రాజ్యాంగంపై అవగాహన పెంపొందించడంతో పాటు అంబేద్కర్ ఆశయాలు, ప్రజాస్వామ్య విలువల పట్ల చైతన్యాన్ని నింపింది.

పోటీల విజేతలు వీరే.

చిత్రలేఖనం పోటీల్లో సీనియర్స్ విభాగంలో ప్రథమ బహుమతిని శివసాయి, ద్వితీయ బహుమతిని సాయి రిషిక్, తృతీయ బహుమతిని ప్రతిభ అందుకున్నారు. జూనియర్స్ విభాగంలో ప్రథమ బహుమతిని శ్లేషా, ద్వితీయ బహుమతిని సాయికుమార్, తృతీయ బహుమతిని శివానందు కైవసం చేసుకున్నారు. రాజ్యాంగ ప్రవేశిక పఠన పోటీలో ప్రథమ బహుమతిని శ్రవంతి, ద్వితీయ బహుమతిని రుత్విక, తృతీయ బహుమతిని చరణ్య సాధించారు. వ్యాసరచన పోటీలో ప్రథమ బహుమతిని హాస్య, ద్వితీయ బహుమతిని అక్షయ, తృతీయ బహుమతిని అవంతిక అందుకున్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి -- చిణ్ణూ యాక్ట్ 1985 మరియుూజూ 2012 చట్టాలపై మధిర కోర్టు సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఎన్. ప్రశాంతి. అవగాహన కల్పించారు.



మధిర నవంబర్ 26(సికె న్యూస్)మధిర లో బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, దాడులను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మధిర కోర్టు సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఎన్. ప్రశాంతి పేర్కొన్నారు.

స్థానిక శ్రీనిధి డిగ్రీ కళాశాల లో నిర్వహించిన బాలికల భద్రత, లైంగిక వేధింపుల నివారణ మరియు మాదక ద్రవ్యాల నిరోధక చట్టాలపై అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బాలికలపై లైంగిక వేధింపులను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన ూజూ ూూషి -- 2012 గురించి వివరించారు. 18 సంవత్సరాల లోపు బాలబాలికలకు ఈ చట్టం రక్షణ కల్పిస్తుందని, లైంగిక వేధింపులు, లైంగిక దాడులు, తీవ్రమైన లైంగిక నేరాలకు సంబంధించి చట్టంలో కఠినమైన శిక్షలు ఉన్నాయని తెలిపారు.

బాలికలు తమకు ఎదురయ్యే అసభ్య ప్రవర్తన, వేధింపులు, బెదిరింపుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా తెలిసిన వ్యక్తులైనా, బంధువులైనా తప్పుగా ప్రవర్తిస్తే భయపడకుండా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. చిణ్ణూ ూజు 1985 గురించి వివరిస్తూ యువత మద్యపానం, ధూమపానానికి దూరం గా ఉంటూ ఉన్నత లక్ష్యాల ను సాధించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, అపరిచితులతో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచుకోరాదని వివరించారు.

బాలికలకు ఏదైనా అన్యాయం జరిగినప్పుడు ఆమెకు అండగా నిలవాలని, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, అత్యవసర సేవల నంబర్ 112 గురించి వివరించారు.బాలికల భద్రత అనేది కేవలం కుటుంబ బాధ్యత మాత్రమే కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ అనిల్ కుమార్ నెహ్రూ, జూనియర్ కళాశాల డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ టి. రమేశ్, బార్ ప్రెసిడెంట్ చావలి రామరాజు, న్యాయవాదులు పీ. కృష్ణా రావు, ఎం సతీశ్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కే.యశోద, పీ ఎల్ వీలు వెంకట్, వెంకటేశ్వర్లు, సుజాత, సునీత పాల్గొన్నారు.

సంవిధాన్ గౌరవ్ దివాస్" కార్యక్రమం బిజెపి నాయకులు నాయకులు



మధిర నవంబర్ 26(సికె న్యూస్)మధిర లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా "సంవిధాన్ గౌరవ్ దివాస్" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మధిర లో భారతీయ జనతా పార్టీ రాజ మోర్చా ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్థానిక అంబేద్కర్ సెంటర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పువ్వుల దండ వేసి ఘనంగా నివాళులు అర్పించిన బీజేపీ నాయకులు, ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు శివరాజ్ సుమంత్,రాజ మోర్చా రాష్ట్ర అధికారప్రతినిధి మరసకట్ల స్వర్ణకర్,బీజేపీ జిల్లా కార్యదర్శి రామిశెట్టి నాగేశ్వరావు ,జిల్లా నాయకులు చిలువేరు సాంబశివరావు రాజ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పాపట్ల రమేష్,రాజ మోర్చా పట్టణ అధ్యక్షుడు పగిడిపల్లి కాశీరావు, పరిమళ నాగరాజు,బొడ్డు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లా కళాకారుల వన మహోత్సవ కార్యక్రమం

డిసెంబర్ 7న కళాకారుల వన మహోత్సవం.. పెద్ద సంఖ్యలో కళాకారులంతా తరలిరావాలని నిర్వాహకుల పిలుపు



మధిర నవంబర్ 26(సికె న్యూస్)మధిర లోమీడియా సమావేశంలోమధిర ప్రముఖ కళాకారుడు పుత్తంబాక కృష్ణప్రసాద్ మాటూరుపేట శ్రీ సీతారామ ఆంజనేయ కళాపరిషత్ ఆధ్వర్యంలో, గడ్డం సుబ్బారావు నేతృత్వంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా కళాకారుల వన సమారాధన కార్యక్రమాన్ని డిసెంబర్ 7వ తేదీన నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

ఈ మేరకు ఆత్కూరు అబ్బూరి వారి తోటలో నిర్వహించనున్న వన మహోత్సవానికి సంబంధించిన వివరాలను మీడియా సమావేశంలో వెల్లడించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కళాకారులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి, ఆత్మీయ కలయికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు, సాహితీవేత్తలు, కళాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్‌లో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీకి బయలుదేరిన మధిర కాంగ్రెస్ నాయకులు!

మధిర నవంబర్ 26(సికె న్యూస్)మధిర లో ూజజ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఈరోజు హైదరాబాద్‌లోనిర్వహించనున్న రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ లో పాల్గొని విజయవంతం చేయడానికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయ్ కుమార్ నేతృత్వంలో మధిర పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా హైదరాబాద్‌కు బయలుదేరారు.ఈ కార్యక్రమంలో మధిర మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



2వ వార్డ్ వివాహ వేడుకల్లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బి.యస్.కేశవ్



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు బృందావన్ గార్డెన్లో లో జరిగిన వివాహ వేడుకల్లో లి బి.యస్.కేశవ్‌లి 2వ వార్డ్ దీ=నా పార్టీ ఇంచార్జ్ దివ్య రంజిత్ హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించి నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ... నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని భగవంతుడిని కోరుకున్నట్లు అయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో:- కౌన్సిలర్స్ ఎం.సంటేన్న, టీఎన్ఆర్ జగదీష్. (సంపూర్ణ హోటల్)నరసింహ మోహన్ యాదవ్.గార్లతో పాటు టిఆర్ఎస్ పార్టీ నాయకులు చిత్తారి కిరణ్, కమ్మరిరాము.రామకృష్ణ.శ్రీరామ్, సూరి, గౌతమ్,స్వామి రెడ్డి,జగదీష్,శశి గౌడ్, హరి గౌడ్, అజయ్ రెడ్డి ,దడవాయి నరసింహులు.తదితరులు అనాస్. పాల్గొన్నారు

ప్రతి కుటుంబానికి ఒక భరోసా .. ఇందిరమ్మ జీవిత బీమా పథకం ఐదు లక్షల బీమా... నమోదు ప్రక్రియం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల నియోజకవర్గంలోని మల్దకల్ మండలంలో పరిధిలోని మేకల సొంపల్లి గ్రామంలో ప్రతి కుటుంబానికి ఒక భరోసా ఇందిరమ్మ జీవిత బీమా ఐదు లక్షల రూపాయలు నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు.ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆన్లైన్ నమోదు ప్రక్రియను ప్రారంభించి అర్హులైన లబ్ధిదారులకు అందజేయడం జరిగింది... ఎమ్మెల్యే కి సర్పంచ్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు....

ఎమ్మెల్యే మాట్లాడుతూ ...

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి గారి నేతృతంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ప్రతి కుటుంబానికి ఒక భరోసా ఇందిరమ్మ జీవిత బీమా 5 లక్షల రూపాయలు కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం పెట్టడం జరిగింది. గతంలో గత ప్రభుత్వం రైతులకు రైతు బీమా పథకాన్ని ప్రవేశపెట్టింది కానీ ఈ ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి అందరికీ ఇందిరమ్మ బీమా పథకం వర్తిస్తుంది. అదేవిధంగా రైతులు ఎవరు కూడా అపోహ పడాల్సిన అవసరం లేదు రైతు బీమా పథకం అదేవిధంగా వర్తిస్తుంది. దానితోపాటు ఇందిరమ్మ జీవిత బీమా పథకం కుటుంబంలో ఒకరికి కుటుంబ పెద్దకి అనుకోకుండా సహజ మరణం ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబానికి నామిని లకు 5 లక్షల రూపాయలు వారి ఖాతాలో నమోదు కావడం జరుగుతుంది. నామినేలు ఒకరే కాకుండా ఇద్దరు ముగ్గురును కూడా పేరు నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు.

గద్వాల నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో వార్డులలో ప్రతి ఒక్కరు ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ జీవిత బీమా ఐదు లక్షల రూపాయల కార్యక్రమంలో ఆన్లైన్ ప్రక్రియలో తమ పేరు నమోదు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు...ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయరాములు, మాజీ ఎంపీపీలు రాజారెడ్డి విజయ్, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, ఉప సర్పంచ్ శివ నాయకులు రమేష్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, నారాయణరెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జననీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం

మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ తో పాటు బి.ఎస్.కేశవ్ మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన జననీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాజీ ఎమ్మెల్యే రావుల రవీందర్ తో పాటు బి.ఎస్.కేశవ్, మున్సిపల్ కౌన్సిలర్లు,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు హాజరయ్యారు.ఈకార్యక్రమంలో:-మున్సిపల్ కౌన్సిలర్ పులిపాటి వేంకటేష్. యం .సంటేన్న. టి ఎన్ ఆర్ జగదీష్. (సంపూర్ణ హోటల్) నరసింహ. మోహన్ యాదవ్. బి. ఆర్. ఎస్. పార్టీ నాయకులు కోటేష్. చిత్తారి కిరణ్. కమ్మరి రాము. సి. రామకృష్ణ. క్రాంతి. దడవాయి నరసింహులు. కే రామ్మన్న. అనాస్. తదితరులు పాల్గొన్నారు

MLA గారి ఆదేశాలు మేరకు 22 వార్డు లో 2 రోజు కొనసాగుతున్న ఇందిరమ్మ జీవిత బీమా నమోదు కార్యక్రమం



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల ఈ సందర్భంగా కౌన్సిలర్ లత వంట భాస్కర్ మాట్లాడుతూ....ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికీ చేరవేయడానికి కృషి చేస్తామని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో లివార్డ్ ప్రజలు కార్యకర్తలు పాల్గొనారుd

జననీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిలతో కలిసి,పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని నూతన జననీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిలు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ,ఎమ్మెల్యే విజయుడు తో కలిసి,హాజరై,రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి,జ్యోతి ప్రజ్వలన చేసి,హాస్పిటల్ యజమానికి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.... అదే విధంగా,నూతన హాస్పిటల్ పరికరాలను పరిశీలించారు... అనంతరం,బి బాసు హనుమంతు నాయుడు ని హాస్పిటల్ యజమాని పూల బొక్కే ఇచ్చి, శాలువతో ఘనంగా సత్కరించారు....ఈ సందర్భంగా,బాసు హనుమంతు నాయుడు కి మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రజల కథే నా ఆత్మకథ బుక్ ను అందజేశారు....ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

మేకల సొంపల్లిలో ఇందిరమ్మ బీమా ప్రారంభం

ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా పథకం ప్రారంభం



మల్దకల్ నవంబర్ 26:జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం మేకల సొంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కే. జయరాముడు, ఉపసర్పంచ్ కే. శివ, మాజీ జెడ్పీటీసీ వై. ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు వై. రాజారెడ్డి, విజయ్, మాజీ ఎంపీటీసీ రమేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్, వెంకటేశ్వర రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి భాస్కర్ రెడ్డి, గ్రామ యువకులు అంజి, గోవిందు, గోపాల్, గుండన్న, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల ఎన్నో ఏళ్ల కల ప్రజాపాలన సీఎం నాయకత్వంలో నెరవేరినది



గద్వాల మండలం ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన ఎమ్మెల్యే

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల నియోజకవర్గం గద్వాల మండలం పరిధిలోని తుర్కొనిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లిఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి లి హాజరయ్యారు. తుర్కొనిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు వరలక్ష్మి, జయలక్ష్మి, వసంత నేడు ఇల్లు నిర్మాణం చేసుకొని నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది . నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే కానుకను అందజేశారు . ఎమ్మెల్యే కి లబ్ధిదారులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ ...

నూతన ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన లబ్ధిదారులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించి వారికి విడతల వారీగా వారి ఖాతాలు డబ్బులను ఐదు లక్షల రూపాయలను నమోదు చేయడం జరిగింది. వాటికి తోడుగా లబ్ధిదారులు మరికొంత డబ్బులను తో ఇంటిని అన్ని వసతులతో ఏర్పాటు చేసుకోవడం జరిగినది.గద్వాల నియోజకవర్గంలో మొదటి విడత లో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగినది. దాదాపుగా 2000 పైగా ఇండ్లు నిర్మాణం పనులు కొనసాగుతున్న. త్వరగా ఇంటి నిర్మాణం పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేయాలి. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదింటి ప్రజల సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి తో సాధ్యమైనది అని పేర్కొన్నారు.

ప్రజలు ఎవరు కూడా ఆందోళన అపోహలు పడాల్సిన అవసరం లేదు ఇల్లు కట్టించుకుంటే డబ్బులు రావని అపోహలు వద్దు ఇల్లు రానివారికి ఎవరు కూడా అపోహ పడవద్దండి. రెండో విడతలో త్వరలో కూడా అర్హులైన లబ్ధిదారులు కు మంజూరు ఏవిధంగా కృషి చేస్తామని తెలిపారు. లిఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కి గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కి గద్వాల నియోజకవర్గ ప్రజలందరి తరపున ధన్యవాదాలు .....

ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మాట్లాడుతూ ...

ఎన్నో ఏళ్ళు గా మా సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి మాకు చాలా సంతోషంగా ఉన్నది మేము ఎల్లప్పుడూ సీఎం కి మంత్రి కి మా ఎమ్మెల్యే కి రుణపడి ఉంటామని వారికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, జిల్లా సర్పంచులు సంఘం అధ్యక్షులు రాజశేఖర్, సర్పంచ్ రాముడు , నాయుకులు అగ్గి రాముడు, శ్రీధర్, నారాయణ రెడ్డి,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ నినో ముప్పుపై అప్రమత్తం.. నీటి పొదుపే మనకు శ్రీరామరక్ష

చేగుంట మండలంలోని మూడు గ్రామాల్లో ప్రత్యేక గ్రామసభలు.. ప్రజలకు అధికారుల అవగాహన



సీ కే న్యూస్ చేగుంట: రానున్న రోజుల్లో ఎల్నినో ప్రభావంతో తాగునీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ చిన్న రెడ్డి, తహసీల్దార్ బాల్ లక్ష్మి, అన్నారు, గురువారం చేగుంట మండలంలోని రాంపూర్, గొల్లపల్లి, సోముల తండా గ్రామాల్లో ఎల్నినో ప్రభావం, నీటి సంరక్షణపై సర్పంచ్ ల ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు.

ఈ కార్యక్రమనికి ఎంపీడీవో చిన్నారెడ్డి, తహసీల్దార్ బాలలక్ష్మి, హౌసింగ్ ఏఈ రియాజుద్దీన్, వ్యవసాయ అధికారి హరిప్రసాద్, మిషన్ భగీరథ ఏఈ దివ్య , వివిధ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సర్పంచులు, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో చిన్నారెడ్డి మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఎల్నినో ప్రభావంతో ఎదురయ్యే నీటి సమస్యలు, తాగునీటి కొరతపై ప్రజలకు వివరించారు. నీటిని వృథా చేయకుండా అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని పిలుపునిచ్చారు.అలాగే ఉపాధి హామీ పథకం కింద జాబ్ కార్డుల ప్రాధాన్యత, వాటి వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో నీటి సంరక్షణ పనులను ప్రజల భాగస్వామ్యంతో చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు ఎల్నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, గ్రామాల అభివృద్ధి, నీటి సంరక్షణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

కుటుంబాలకు ఆర్థిక భరోసా.. ఇందిరమ్మ జీవిత బీమా పథకానికి శ్రీకారం సర్పంచ్ పద్మమ్మ వెంకటేష్ నాయక్.



మల్దకల్, నవంబర్ 26: జోగులంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల నేతివానిపల్లి గ్రామంలో ప్రజల కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని మల్దకల్ మండలం నేతివానిపల్లి గ్రామ పంచాయతీలో గ్రామ సర్పంచ్ శ్రీమతి పద్మమ్మ వెంకటేష్ నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ జీవిత బీమా పథకం పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడంలో ఈ పథకం కీలకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ పథకంపై అవగాహన పెంచుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గ్రామంలోని అర్హులైన ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా గ్రామ పంచాయతీ తరపున పూర్తి సహకారం అందిస్తామని సర్పంచ్ వెల్లడించారు. ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు, రేషన్ డీలర్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పలు వివాహం వేడుకలో నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల నియోజకవర్గం & అయిజ మండలం లోని జరిగిన పలు వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను లిఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి లి అక్షంతలు వేసి ఆశీర్వదించారు. వారి దాంపత్య జీవితం ఆనందం, ఆయురారోగ్యలతో అష్టఐశ్వర్యాలతో కళకళలాడాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీలు విజయ్ రాజారెడ్డి జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, మాజీ వైస్ ఎంపీపీ వీరన్న, సీనియర్ నాయకులు విక్రమ్ సింహారెడ్డి, రమేష్ రెడ్డి, సర్పంచ్ తూం కృష్ణ రెడ్డి, సింగల్ విండో వైస్ చైర్మన్ విష్ణు మాజీ సర్పంచ్ విజయభాస్కర్ రెడ్డి, నాయకులు అజయ్, వెంకటన్న, శ్రీనివాసులు రెడ్డి, జీవన్ రెడ్డి, సవారన్న, లక్ష్మి రెడ్డి,భాస్కర్ గౌడ్, మధునాయకి, నారాయణ రెడ్డి, మహేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

పోకల వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు

గరిడేపల్లి సి కె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు

ప్రపంచ దేశాల రాజ్యాంగాలన్నింటికంటే కూడా భారత దేశ రాజ్యాంగం చాలా గొప్పదని ప్రతి మనిషికి సమానంగా హక్కులు,స్వేచ్ఛ ఇచ్చినదని దానిని రక్షించుకునే బాధ్యత మనందరి పై వున్నదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు.భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు గరిడేపల్లి మండల సిపిఐ సమితి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగాన్ని కాపాడాలని కోరుతూ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, వారు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా ఎదగటానికి అనేక రకాల చట్టాలను చేసినారని ఆ కారణంగానే నేడు అందరూ కూడా సమానం గా స్వేచ్ఛను అధికారాన్ని అనుభవిస్తున్నారని,భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత భారత దేశ పౌరులుగా మనందరిపై ఉన్నదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య ఏఐటీయుసి జిల్లా కార్యదర్శి త్రిపురం సుధాకర్ రెడ్డి సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎర్ల అంజి రెడ్డి కుందూరు వెంకటరెడ్డి వేషాల ఆంజనేయులు కట్ట అశోక్ పోకల ఆంజనేయులు పంగా గోవిందు, సైదులు, షేక్ నబిసాహెబ్ గోధుమల ఈశ్వర చారి పీర్ సాహెబు , ప్రతాని సైదులు చెవ్వ ఎంకన్న తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాల అమలుపై జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ!

| పాఠశాల నుంచి అంగన్వాడీ వరకు.. ఇందిరమ్మ ఇళ్లు, బీమా నమోదు, సెంట్రల్ కిచెన్ పరిశీలన



మల్దకల్ నవంబర్26: జోగులంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కుర్తి రావులచెరువు గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్యా, వైద్య, పోషకాహార సేవలు ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా అనే అంశంపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షణలో భాగంగా జిల్లా కలెక్టర్ కుర్తి రావులచెరువు గ్రామంలో ఆకస్మికంగా పర్యటించి పలు ప్రభుత్వ సంస్థలు, అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందుతున్న విద్యా సౌకర్యాలు, పాఠశాల నిర్వహణ తీరును పరిశీలించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు అందుతున్న సేవలు, పోషకాహార పంపిణీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలును కూడా పరిశీలించి భోజన నాణ్యత, నిర్వహణకు సంబంధించిన వివరాలను పరిశీలించారు.అదేవిధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు ప్రక్రియను పరిశీలించి సంబంధిత వివరాలను తెలుసుకున్నారు. గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను సందర్శించి గృహ నిర్మాణాల పురోగతిని పరిశీలించారు. అనంతరం సెంట్రల్ కిచెన్‌ను సందర్శించి దాని నిర్వహణ, ఆహార తయారీకి సంబంధించిన అంశాలను పరిశీలించారు.ఈ పర్యటనలో ఎంపీడీవో, తహసీల్దార్ (ఎమ్మార్వో), గ్రామ పెద్దలు, పంచాయతీ కార్యదర్శి, జీపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ప్రభుత్వ పథకాల అమలు, విద్యార్థులకు నాణ్యమైన విద్య, చిన్నారులకు పౌష్టికాహారం, అర్హులైన పేదలకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా క్షేత్రస్థాయి పర్యవేక్షణకు ఈ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.

జాతీయ న్యాయ దినోత్సవం, భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా న్యాయ అవగాహన కార్యక్రమం

| రామన్నపేటలో ఘనంగా నిర్వహణ -- రాజ్యాంగ హక్కులు, విధులపై ప్రజలకు అవగాహన.



సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 26. యాదాద్రి భోనగిరి జిల్లా వలిగొండజాతీయ న్యాయ దినోత్సవం మరియు భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రామన్నపేటలోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా కమిటీ చైర్మన్ శ్రీమతి జి. సబిత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది అని, ప్రతి పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, గౌరవప్రదమైన జీవనానికి రాజ్యాంగం భరోసా కల్పిస్తుందని తెలిపారు. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు, రాజ్యాంగ విలువలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు.కుల, మత, ప్రాంత, ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికీ సమాన న్యాయం అందించడమే రాజ్యాంగ లక్ష్యమని పేర్కొన్నారు. సమాజంలోని అట్టడుగు వర్గాలు, మహిళలు, పిల్లలు, వృద్ధులు, దివ్యాంగులు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు న్యాయ సేవలు చేరువ చేయడంలో న్యాయ సేవా సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఉచిత న్యాయ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థిక పరిస్థితుల కారణంగా ఎవరూ న్యాయానికి దూరం కాకూడదని అన్నారు.అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి వి. రత్నకుమారి, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ జడ్జి శ్రీ డి. సత్తయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి హక్కులతో పాటు బాధ్యతలను కూడా నిర్దేశించిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవిస్తూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు.

భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు...

అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు



పెబ్బేరు నవంబర్26 (సి కే న్యూస్)భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.రాజ్యాంగం కల్పించిన హక్కులు, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం వంటి గొప్ప విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. అంబేద్కర్ చూపిన మార్గంలో పయనిస్తూ కులమతాలకు అతీతంగా సమానత్వ భావనతో సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దారపోగు వెంకటేష్, ఉప సర్పంచ్ పెద్దింటి నందీశ్వర్, వార్డు సభ్యులు మాల సతీష్, దేవర్ల అరుణ, బీసుపల్లి, దాది రాముడు, బొంగు ఆశన్న, దాది శేఖర్, కటికల బీసన్న, కావలి కురుమన్న, పింజరి సర్వర్, బాలయ్య గౌడ్, గొల్ల చంద్రాయుడు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కనకదాసు జయంతి మహోత్సవాలకు ఘన ఆహ్వానం..

భక్తి, సమానత్వం, మానవత్వానికి ప్రతీక శ్రీ కనకదాసు...

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :భారతీయ భక్తి సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడు,గొప్ప వాగ్గేయకారుడు,కవి,తత్వవేత్త శ్రీ కనకదాసు.తన భక్తి కీర్తనల ద్వారా సమాజానికి సమానత్వం, మానవత్వం, ఆధ్యాత్మికత వంటి గొప్ప సందేశాలను అందించిన మహనీయుడు.కులమత భేదాలకు అతీతంగా భగవంతుని దృష్టిలో భక్తికే ప్రాధాన్యత ఉంటుందని తన జీవిత సందేశం ద్వారా చాటిచెప్పిన భక్తాగ్రేసరుడు శ్రీ కనకదాసు...
జయంతి వేడుకలకు ఆహ్వానం..శ్రీ కనకదాసు జయంతిని పురస్కరించుకొని జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా కురువ కుల బాంధవులు తమ తమ గ్రామాల్లో జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటున్నారు.ఈ సందర్భంగా రేపు అనగా శుక్రవారం ఉదయం 10:00 గంటలకు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా ఉన్న కురువ సంఘం స్థలంలో శ్రీ కనకదాసు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నాము.
ఈ జయంతి మహోత్సవానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు,ప్రజాప్రతినిధులు,ప్రజాసంఘాల నాయకులు, ఉద్యోగులు, కుల సంఘాల ప్రతినిధులు, యువత, కురువ కుల బాంధవులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై శ్రీ కనకదాసు ఆశయాలను స్మరించుకుంటూ వేడుకలను విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాము...
రండి... కదలిరండి... మహనీయుడు శ్రీ కనకదాసు చూపిన భక్తి మార్గాన్ని, సమానత్వ సందేశాన్ని స్మరించుకుంటూ జయంతి వేడుకలను ఐకమత్యంతో ఘనంగా జరుపుకుందాం...
ఆహ్వానించు వారు...కురువ సంఘం జోగులాంబ గద్వాల జిల్లా కమిటీ సభ్యులు..



60 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ అడిషనల్ డివిజనల్ ఇంజనీరింగ్ కార్యాలయం ఏ డి ఈ రమేష్ బాబు



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :జోగులాంబ గద్వాల జిల్లా:గద్వాల పట్టణంలోని వేలు లంచం తీసుకుంటూ కృష్ణా రోడ్ లో ఉన్న ఏసీబీకి పట్టుబడ్డాడు... అడిషనల్ డివిజనల్ ఇంజనీరింగ్ కార్యాలయం

అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్త హత్య

ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన భార్య.. ఇద్దరు అరెస్ట్



మహబూబాబాద్ జిల్లా, గూడూరు:వివాహేతర సంబంధానికి భర్త అడ్డుగా ఉన్నాడని భావించిన మంజుల, తన ప్రియుడు ఆవుదెడ్డి రాజుతో కలిసి భర్త సారయ్యను హత్య చేసిన ఘటన అయోధ్యపురం గ్రామంలో వెలుగుచూసింది. ఈ కేసులో మంజుల (36), రాజు (26)లను గూడూరు సీఐ వి. వినయ్ కుమార్, ఎస్ఐ సీహెచ్. రమేష్ బాబు అరెస్ట్ చేశారు.నవంబర్ 19న రాత్రి సారయ్య నిద్రిస్తున్న సమయంలో దుప్పటితో ఊపిరాడకుండా చేసి గొంతు నులిమి హత్య చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. అనంతరం గుండెపోటుగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. నిందితుల నుంచి హత్యకు ఉపయోగించిన దుప్పటి, సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

సింగిల్ విండో డైరెక్టర్‌గా ఎన్నికైన దేవన్న యాదవ్‌కు ఘన సన్మానం

| శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి



సి కె న్యూస్ ప్రతినిధి వనపర్తి జిల్లా : సింగిల్ విండో డైరెక్టర్‌గా ఎన్నికైన దేవన్న యాదవ్‌ను తెలంగాణ రాష్ట్ర ఏఐపీసీ అధ్యక్షులు, వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.గురువారం తన నివాసంలో దేవన్న యాదవ్‌ను శాలువాతో సత్కరించి, బహుమతిని అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి మాట్లాడుతూ.. వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా పార్టీ కష్టకాలంలో అంకితభావంతో పనిచేసిన దేవన్న యాదవ్ సేవలను పార్టీ గుర్తించి సింగిల్ విండో డైరెక్టర్‌గా అవకాశం కల్పించడం సంతోషకరమని అన్నారు.పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే నాయకులకు తగిన గుర్తింపు, అవకాశాలు లభించడం శుభపరిణామమని పేర్కొన్నారు. దేవన్న యాదవ్ తనకు అప్పగించిన సింగిల్ విండో డైరెక్టర్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు, రైతులకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.దేవన్న యాదవ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజాసేవలో ముందుకు సాగాలని డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి అభిలషించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి దయాకర్, మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వనపర్తిలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

రాజ్యాంగ చైతన్య సభకు భారీ స్పందన -- అంబేద్కర్‌కు ఘన నివాళులు

సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి జిల్లా వనపర్తి, నవంబర్ 26: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ ఎస్సీ మోర్చా వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో గురువారం వనపర్తిలోని అంబేద్కర్ చౌరస్తాలో రాజ్యాంగ చైతన్య సభ ఘనంగా నిర్వహించారు. ఈ సభకు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.
బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గంధం ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముందుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు, ప్రజలు కలిసి భారత రాజ్యాంగ పీఠికను సామూహికంగా పఠించారు.
ఈ సందర్భంగా మాజీ జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం కోట్లాది మంది భారతీయుల జీవితాలకు భరోసా కల్పిస్తుందని అన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా కుల, మతాలకు అతీతంగా సమ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.
బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగానికి గౌరవం కల్పిస్తూ రాజ్యాంగ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ గౌడ్, పెద్ది రాజు, వారణాసి కల్పన మాట్లాడుతూ జిల్లాలో పార్టీ బలోపేతానికి ఎస్సీ మోర్చా కీలక పాత్ర పోషిస్తోందని, గ్రామ గ్రామాన రాజ్యాంగ చైతన్యాన్ని తీసుకెళ్లాలని అన్నారు. బీజేవైఎం నాయకులు యువత రాజ్యాంగాన్ని చదవడంతో పాటు దాని స్ఫూర్తిని జీవితంలో ఆచరించాలని, విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు.
ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గంధం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం వల్లే సామాన్య కార్యకర్తలు కూడా తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తపరచగలుగుతున్నారని అన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు, విద్యా హక్కు, గౌరవంగా జీవించే హక్కులను కాపాడుకోవాలని, హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తించాలని పిలుపునిచ్చారు.
వనపర్తి జిల్లాలో ప్రతి దళిత బిడ్డ విద్యావంతుడై ఉన్నత స్థాయికి ఎదగాలని, అదే అంబేద్కర్‌కు అందించే నిజమైన నివాళి అని ఆయన అన్నారు. సభకు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సరోజ యాదవ్, పార్టీ సీనియర్ నాయకురాలు సుమిత్రమ్మ, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి శ్వేత, నాగర్ కర్నూల్ బీజేవైఎం ఇన్‌చార్జి కదిరే మధు, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అరవింద్, వాణిజ్య సెల్ జిల్లా కన్వీనర్ గోపినాథ్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గంధం బాలపీరు, కడమంచి శివ, ముప్పూరి గణేష్, ప్రధాన కార్యదర్శి గగనం శివతో పాటు బీజేపీ జిల్లా నాయకులు, ఎస్సీ మోర్చా, బీజేవైఎం, మహిళా మోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

